TS-11-0036701

## మంచిమాట

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155


తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 40 శుక్రవారం, అక్టోబర్ 09, 2026 , పేజీలు - 12 వెల : 2/-



# పేదల ఓట్లు తొలగించే కుట్ర

● ఓటు హక్కు హరణకు బీజేపీ పార్టీ పన్నాగం ● సైమన్ కమిషన్‌లా ఉపయోగించే ప్లాన్ ● మోదీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు ● సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి ● గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పోరాటం తప్పదు ● ఢిల్లీ ఇండియా కూటమి నిరసనలో రేవంత్

**న్యూఢిల్లీ,అక్టోబర్ 8 :** ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని

మిగతా2లో...

## జీఎస్టీ సంస్కరణల్లో రాష్ట్రాల ప్రయోజనాలు ఉండాలి

- తెలంగాణ ఆదాయ ప్రయోజనాలను పరిరక్షించాలి: భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,అక్టోబర్ 8 :** జీఎస్టీ సంస్కరణ లను స్వాగతిస్తూనే రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను పరిరక్షించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కేంద్రాన్ని కోరారు. 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు.నిజాయితీగా పన్నులు

మిగతా2లో...

# మారుమూల పల్లెలకూ బ్యాంకులు, ఆసుపత్రులు

● టెలికాం రంగంలో సరికొత్త విప్లవం తెచ్చాం ● 'డిజిటల్ ఇండియా'తో టెక్నాలజీ అందుబాటులోకి ● ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు ● ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన మోదీ




**న్యూఢిల్లీ,అక్టోబర్ 8 :**దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న 10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ భారత టెలికాం, డిజిటల్ రంగాల ప్రగతిని సమగ్రంగా వివరించారు. కరోనా సంక్షోభ సమయంలోనూ వెనకడుగు వేయకుండా టెలికాం సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు బలంగా తీసుకెళ్లామని చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ ఆధారంగానే పల్లెల్లో ఉండే ప్రజల ముంగిటకు బ్యాంకింగ్, వైద్యం సహా కీలకమైన ప్రభుత్వ సేవలను చేర్చడం సాధ్యమైందని స్పష్టం చేశారు. విప్లవాత్మక టెలికాం సంస్కరణల ద్వారా దేశంలో పారదర్శక పాలనను మరింత బలోపేతం చేశామని, పేదలకు అందాల్సిన సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనం పక్కదారి పట్టకుండా కాపాడగలిగామని తెలిపారు.

వ్యవస్థల్లో తీసుకొచ్చిన ఈ మార్పులను ఎవరు వ్యతిరేకించినా సంస్కరణల ప్రయాణం ఆగబోదని స్పష్టం

మిగతా2లో...



2లో

## ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. రైతులను అణిచివేసే ప్రభుత్వం

- రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు: హరీశ్‌రావు

# వ్యాపారులకు భారీ ఊరట..

● పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు ● ప్రాసిక్యూషన్ పరిమితి రూ. 5 కోట్లకు పెంపు ● ఇ-కామర్స్ వ్యాపారులకు జరిమానా తగ్గింపు ● ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పై అధ్యయనానికి కమిటీ ● జీఎస్టీ నిభంధనల్లో సంచలన మార్పులు ● జీఎస్టీ రేట్లలో ఊరట.. ఈసారి లేని మార్పులు ● 57వ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!




**న్యూఢిల్లీ,అక్టోబర్ 8 :** జీఎస్టీ కౌన్సిల్ గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఈ కౌన్సిల్ ఒక కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, జీఎస్టీ కింద ఎటువంటి అరెస్టులు జరగవు. జీఎస్టీ కింద అరెస్టు చేసే అధికారాన్ని కౌన్సిల్ పూర్తిగా తొలగించింది. అలాగే, ప్రాసిక్యూషన్ పరిమితిని రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచింది. జీఎస్టీ విధానంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఢిల్లీలోని భారత్ మండపంలో గురువారం జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన అమలు,

మిగతా2లో...

# 'బిల్డ్ ఏపీ' మా నినాదం

- ఒప్పందాలను వాస్తవ పెట్టుబడులుగా మారుస్తాం
- 22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగాం
- దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలకు ముందుకు
- పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో అనుమతులు
- వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో సిఎం చంద్రబాబు




**న్యూఢిల్లీ,అక్టోబర్ 8 :** 'బిల్డ్ ఏపీ' నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు,

మిగతా2లో...




2లో

## కాంగ్రెస్ చలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తం

## నటనా దిగ్గజం నానా పటేకర్ కన్నుమూత



2లో

# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

● మోదీ, షాకు సద్బుద్ధి కలగాలి ● రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు



**న్యూఢిల్లీ,అక్టోబర్ 8 :** స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్?కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళులర్పించారు. దిల్లీలో శుక్రవారం

మిగతా2లో...

# పేదల ఓట్లు తొలగించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది.

ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# ఇది ప్రజా ప్రభుత్వం కాదు..
# రైతులను అణిచివేసే ప్రభుత్వం

**హైదరాబాద్:అక్టోబర్ 8 :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాదని, రైతులను అణిచివేసే విధంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు.**రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది?**రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్‌రావు అన్నారు. రైతు భరోసా నిధులు, పంటల కొనుగోళ్లు, పంట బోనస్ వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.**పంటల కొనుగోలుపై విమర్శలు**కేంద్రం నిర్దేశించిన పరిమితుల మేరకే పంటలు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ వైఖరి రైతులకు ఇబ్బందులు కలిగిస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయా లతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.**రైతుల సమస్యలు పరిష్కరించాలి**రైతులకు అండగా నిలిచి వారి సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని హరీశ్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా పంటల కొనుగోళ్లు, సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నటనా దిగ్గజం నానా పటేకర్ కన్నుమూత



**ముంబై,అక్టోబర్ 8 :** ప్రముఖ బాలీవుడ్, మరాఠీ నటుడు నానా పటేకర్ (75) కన్నుమూశారు. గోవాలోని తన నివాసంలో గురువారం తెల్లవారుజామున గుండెపోటుకు గురయ్యారు. వైద్యులు సుమారు 45 నిమిషాల పాటు ప్రయత్నించినప్పటికీ ఆయనను కాపాడలేకపోయారు. 1978లో సినీ రంగంలోకి అడుగుపెట్టిన నానా పటేకర్ 'సలామ్ బాంబే', 'పరిందా', 'క్రాంతివీర్', 'అగ్ని సాక్షి', 'అబ్ తక్ ఛప్పన్', 'వెల్‌కమ్' వంటి చిత్రాలతో గుర్తింపు పొందారు. మూడు జాతీయ చలనచిత్ర పురస్కారాలు అందుకున్నారు. కళారంగానికి చేసిన సేవలకు 2013లో పద్మశ్రీ పురస్కారం వరించింది. నటుడిగానే కాకుండా రైతుల సంక్షేమం కోసం 'నామ్ ఫౌండేషన్' ద్వారా సేవలందించారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ చలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తం

- సీఈసీ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నిరసన
- భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అరెస్ట్

**హైదారాబాద్,అక్టోబర్ 8 (పిసిడబ్ల్యు న్యూస్):** హైదరాబాద్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియలో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన చలో లోక్ భవన్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ లోక్ భవన్ వైపు దూసుకెళ్లింది. వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు లోక్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి మరియు కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టుల అనంతరం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు నెలకొన్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఓటు హక్కును కాపాడటంలో సిఇసి విఫలమయ్యారని ఆరోపించారు. పారదర్శకమైన రీతిలో ఎన్నికల వ్యవస్థ సాగాలంటే సిఇసి జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలను కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేయించడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు ముమ్మాటికీ అక్రమమని, అప్రజాస్వామికమని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య సూత్రాలను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టి పారదర్శకమైన ప్రక్రియను చేపట్టే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ కాంగ్రెస్ స్పష్టం చేసింది.

# వ్యాపారులకు భారీ ఊరట..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాసిక్యూషన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాలను తొలగిస్తూ.. కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో జీఎస్టీ ఉల్లంఘనలకు సంబంధించి పన్ను అధికారులు నేరుగా అరెస్ట్ చేసే అవకాశం ఇక ఉండదు. ఇప్పటివరకు తీవ్రమైన పన్ను ఎగవేత, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వంటి కొన్ని కేసుల్లో జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసే అధికారం ఉంది. ఈ అధికారాన్ని పరిమితం చేయడం ద్వారా సాధారణ పన్ను వివాదాలు, వ్యాపార సంబంధిత పొరపాట్లు క్రిమినల్ చర్యల స్థాయికి వెళ్లకుండా చూడాలనే ఉద్దేశంతో సంస్కరణలు తీసుకొచ్చింది కేంద్రం. పన్ను బకాయిల వసూలు, వడ్డీ, జరిమానాల విధింపు వంటి ఇతర చర్యలు మాత్రం కొనసాగుతాయి. అదే సమయంలో జీఎస్టీ కింద ప్రాసిక్యూషన్ ప్రారంభించే పరిమితిని కూడా భారీగా పెంచారు. ఇప్పటివరకు రూ.1 కోటి పన్ను ఎగవేతకు సంబంధించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ ప్రారంభించే అవకాశం ఉండగా.. ఇకపై ఆ పరిమితిని రూ.5 కోట్లకు పెంచారు. అంటే రూ.5 కోట్లకు లోబడిన పన్ను ఎగవేత కేసుల్లో క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు వెళ్లే అవకాశం తగ్గనుంది. ఈ మార్పులను పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయడం, వ్యాపార సంస్థలపై అనవసరమైన చట్టపరమైన ఒత్తిడిని తగ్గించడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో కొత్త సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. జీఎస్టీ 2.0లో భాగంగా కేవలం అరెస్ట్, ప్రాసిక్యూషన్ నిబంధనలే కాకుండా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వ్యవస్థలో మార్పులు, రిఫండ్లను వేగవంతం చేయడం, వివాదాలను తగ్గించడం వంటి పలు అంశాలపై కూడా కౌన్సిల్ దృష్టి సారించింది. మొత్తంగా చూస్తే, జీఎస్టీ అమలులో కఠినమైన క్రిమినల్ చర్యల కంటే పన్ను వసూళ్లు, అనుసరణ, సులభమైన వ్యాపార విధానాలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా తాజా నిర్ణయాలు ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఈ మార్పులు పూర్తిగా అమల్లోకి రావడానికి అవసరమైన చట్టపరమైన సవరణలు, తదుపరి ప్రక్రియ కూడా కీలకం కానున్నాయి.

# 'బిల్డ్ ఏపీ' మా నినాదం

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించా రు. గత 28 నెలల్లో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు. నదుల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్‌ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. 'ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష' అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల పల్లెలకూబ్యాంకులు, ఆసుపత్రులు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు.దేశంలో టెలికాం మౌలిక వసతులు ఊహించని రీతిలో విస్తరించాయని మోదీ వెల్లడించారు. దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ నెట్‌వర్క్ చేరుకుందని, ప్రస్తుతం 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు. 2022 నాటి పరిస్థితులతో పోలిస్తే దేశంలో మొబైల్ ఇంటర్నెట్ వేగం ఏకంగా పది రెట్లు పెరగడం గర్వకారణమని చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఇన్వెస్ట్', 'ఇన్నోవేట్' నినాదాలతో మొబైల్స్, టెలికాం పరికరాల తయారీలో భారత్ ప్రపంచ కేంద్రంగా అవతరిస్తోందని కొనియాడారు. డిజిటల్ సేవలు పెరుగుతున్న కొద్దీ ఫోన్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ భద్రతను పటిష్టం చేయడం అత్యవసరమని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం డీప్‌ఫేక్స్, సైబర్ మోసాలు సమాజానికి అతిపెద్ద సవాలుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, టెక్ సంస్థలు, ఆర్థిక రంగాలు కలిసి డీప్‌ఫేక్స్‌ను అడ్డుకునేందుకు ఒక గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల వద్దకు మోసపూరిత సమాచారం చేరకముందే సాంకేతిక సాయంతో అడ్డుకునేందుకు అంతర్జాతీయ టెలికాం ఆపరేటర్లు, జీఎస్ఎంఏ సమష్టిగా పనిచేయాలని సూచించారు.భుత్వ అధినేతగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సమయంలో ఐఎంసీ 10వ వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో ప్రత్యేకమని మోదీ చెప్పారు. ఈ ఏడాది జీఎస్ఎంఏ బోర్డు సమావేశానికి భారత్ వేదికగా నిలవడంపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన టెలికాం నిపుణులకు స్వాగతం పలికారు.

# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్టు తెలిపారు. అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపిం చారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్ లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు. ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయిం ట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే దిల్లీకి చేరుకున్నారు. ఇదిలా ఉండగా, సీఈసీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఇండీ కూటమి ఎంపీలు పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ గురువారం భోపాల్‌లో ఆందోళన నిర్వహించింది. వ్యాపమ్ స్క్వేర్ నుంచి బోర్డ్ ఆఫీస్ స్క్వేర్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" అనే నినాదంతో భోపాల్ నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామని తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణల్లో రాష్ట్రాల ప్రయోజనాలు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించే వారికి విధానాలను సరళీకరించడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేతకు పాల్పడేవారిపై కఠిన చర్యలు కొనసాగించాలని భట్టి అన్నారు. జీఎస్టీ అమలులో కేంద్రం, రాష్ట్రాలు భాగస్వాములుగా పనిచేస్తూ రాష్ట్రాల ఆదాయాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వాటా సుమారు 35 శాతం ఉందని, ఆదాయంలో తగ్గుదల రాష్ట్రంలో పాఠశాలలు, ఆసుపత్రులు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. మోటార్ వాహనాలు తదితర రంగాల్లో ప్రతిపాదిత మార్పుల వల్ల తెలంగాణకు ఏటా సుమారు రూ.800 కోట్ల ఆదాయ ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు, నకిలీ ఇన్‌వాయిస్‌లు, గుర్తింపు వివరాల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని భట్టి కోరారు. అలాగే హైదరాబాద్‌లో జీఎస్టీఎన్, జీఎస్టీ కౌన్సిల్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, కీలక కమిటీల్లో తెలంగాణకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయం అంతిమంగా ప్రజలకు చెందుతుందని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

# 'సీతారామ' సత్తుపల్లి ట్రంక్ పనులను వేగవంతం చేయాలి



**సత్తుపల్లి:అక్టోబర్ 8 :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చే లక్ష్యంతో చేపట్టిన 'సీతారామ' ఎత్తిపోతల పథకం, సత్తుపల్లి ట్రంక్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయి ప్రాజెక్టు పురోగతి, పెండింగ్ పనులు, భూసేకరణ, పైప్‌లైన్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.**రైతులకు వెంటనే పరిహారం** పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని తుమ్మల కోరారు. సత్తుపల్లి ట్రంక్ పనులు పూర్తయితే సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయని తెలిపారు.**ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా** వర్షాభావ పరిస్థితుల్లో ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా కల్పించడంలో సీతారామ ప్రాజెక్టు కీలకంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి నీటిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.**పెండింగ్ పనులపై అధికారులకు ఆదేశాలు** మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. భూసేకరణ, పైప్‌లైన్, ఇతర పనుల పురోగతిని సమీక్షించి, రైతులకు త్వరగా సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయడంతో పాటు భూసేకరణ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు.

# ఆలయ నిధులపై బీజేపీ నేత రాంగోపాల్‌రెడ్డి ఆరోపణలు



చర్చ:- హుస్నాబాద్:ఆలయాల సొమ్మును ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేస్తున్నారు దేవాలయాల అభివృద్ధికి భక్తులు, దాతలు సమకూర్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకోవడం సరికాదని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ..దకొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి రూ.3.80 కోట్లు, పొట్లపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయానికి రూ.1.50 కోట్లు, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి రూ.85 లక్షలు మంజూరు చేసినట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఎండోమెంట్ శాఖ పరిధిలోని ఆయా దేవాలయాల బ్యాంకు ఖాతాల్లోని ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఆలయాలకు చెందినవేనని, వాటిలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నిధులు లేవని ఆయన పేర్కొన్నారు. పరిపాలనా అనుమతులు ఇవ్వడాన్ని ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లుగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. భక్తులు, దాతల విరాళాలను వినియోగించుకునేందుకు అనుమతులు ఇచ్చి, వాటినే ప్రభుత్వ నిధులుగా పేర్కొంటున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని, ఆలయాల నిధులపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# హుస్నాబాద్‌లో 'రావణవధ' కార్యక్రమం వద్దు



చర్చ:- హుస్నాబాద్:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో దసరా సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో రావణుడి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని నిషేధించాలని కౌన్సిలర్ గాదెపాక రవీందర్ కోరారు. పర్యావరణానికి విఘాతం కలిగించే బాణాసంచా వినియోగంతోపాటు ప్రజల మనోభావాలను దెబ్బతీసే కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. హుస్నాబాద్ జనజాగృతి కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రావణుడిని అవమానించేలా దిష్టిబొమ్మ దహనం చేయడం సముచితం కాదన్నారు. రావణవధ సందర్భంగా పెద్దఎత్తున టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలను నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, బీఎస్పీ నాయకుడు భూమిని బాబు, ప్రజా సంఘాల నాయకులు మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, గడిపి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా న్యాయవాదుల రాస్తారోకో



చర్చ:ఖమ్మం లీగల్ కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, అక్రమ అరెస్టులను ఖండించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "బీజేపీ డౌన్ డౌన్" జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులపై దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఎంపీపై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పాక్షికత ఉండాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసే విధంగా ఎన్నికల సంఘం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.న్యాయవాదులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల అనుసరిస్తున్న విధానాలను పునఃపరిశీలిం చాలని, తెలంగాణ ప్రజల హక్కులు, ప్రయోజనాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రతి ఒక్కరికీ కల్పించాలని కోరారు. ప్రజా సమస్యలపై న్యాయవాదులు ప్రజల తరఫున తమ గళాన్ని నిరంతరం వినిపిస్తారని పేర్కొన్నారు. ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి కార్యక్రమంలో పాల్గొని న్యాయవాదుల నిరసనకు మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయవాదులు తమ వంతు బాధ్యతగా నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు బత్తుల బసవపు పున్నయ్య, కర్లపూడి శ్రీనివాసరావు, వై.వి. శ్రీనివాస్ నాయుడు, సింగం జనార్ధన్, కాసర రాజశేఖర్ రెడ్డి, హేమంత్ కుమార్, ఆకుల శేఖర్, ఎస్వీ రమణ, ఆర్ ఎల్ ఎన్ శాస్త్రి, పాములు దానయ్య చంద్రశేఖర్ గుప్తా, డోన్వాన్ వెంకియ్య, డి .రాము,పంబ నాగేశ్వరరావు, పి. పాపారావు, చంద్రశేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. మహిళా న్యాయవాదులు పూట్కూరి విజయలక్ష్మి, ప్రవళిక, అనుష తదితరులు కూడా పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

# అక్కన్నపేట - కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



చర్చ: అక్కన్నపేట్ :మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. సర్పంచ్ సంపత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, అక్కన్నపేట మండల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో విస్తృతంగా పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అర్హులైన ప్రతి ఒక్కరి ఎమ్మెల్సీ ఓటు.**
**నమోదయ్యేలా సమన్వయంతో పనిచేయాలి.**







చర్చ :- చంద్రుగొండ.అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గురువారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

తిప్పినపల్లి గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు సుంకర రామారావు గారి మాతృమూర్తి సుంకర కౌసల్య గారి దశదిన కార్యక్రమంలో మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌసల్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తుపాకుల జయమ్మ గారి పార్థివదేహాన్ని సందర్శించిన మెచ్చా నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు.

చంద్రుగొండలో మాజీ జెడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి గారి మాతృమూర్తి చిట్టెమ్మ గారు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనగాం రుక్మిణి గారి కుమారుడు లిఖిత్ సాయి మురళి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మెచ్చా నాగేశ్వరరావు, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు.

అర్హులందరికీ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించాలి

ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు నమోదయ్యేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధ్యులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఎవరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయించేలా కృషి చేయాలని అన్నారు. పార్టీ శ్రేణులు ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ, ఓటు నమోదు విషయంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు.

ఈ పర్యటనలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మేడా మోహన్‌రావు, భూపతి రమేష్, మండల మాజీ ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, తుంగారం సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్ నాయక్, గాదె లింగయ్య, మాజీ సర్పంచులు పూసం వెంకటేశ్వర్లు, పాండ్ల అంజన్‌రావు, గుగులోతు రామారావు, ఎస్టీ సెల్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కేలోతు శ్రీను నాయక్, బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మల్లెం వెంకటేశ్వర్లు, నాయకులు అబ్బాస్ అలీ, తాళ్ల వెంకటరత్నం, జానకి రాములు, తిప్పనపల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కొండ, అంచ కృష్ణ, ఆకుల శ్రీనివాసు, అంచ యాకయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్, ఇమ్మడి ముక్తేశ్వరరావు, కెక్కర్ల వెంకన్న, మంద అనీల్, భుక్యా రవి, యువ నాయకులు పోశం హనుమంతరావు, బానోతు రాజ్‌కుమార్, సయ్యద్ జాన్ పాషా, రామిశెట్టి సైదయ్య, షేక్ జాఫర్, ఆకుల శ్రీను, షేక్ ముస్తఫా, గుంపెనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాసం ముగింపు

**తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం**
**కీలకం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.**





చర్చ :- అశ్వారావుపేటఅశ్వారావుపేట రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ఎంతో కీలకమని అన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే సమతుల్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.

పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు, ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా పోషణ కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను ఎమ్మెల్యే పరిశీలించారు. చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తదితర ఆహార పదార్థాల పోషక విలువలను అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహార సేవలపై అధికారులు అవగాహన కల్పించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల బరువు, ఎదుగుదలను పర్యవేక్షించడంతో పాటు గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలు బాలింతలకు 14 వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ ఉదయజ్యోతి పోషక ఆహార పదార్థాలు అందించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొని డెలివరీ సమయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

**సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా హెల్త్ క్యాంప్**
**కార్మికులకు ఘన సన్మానం.**
**కాళ్లు కడిగి గౌరవించిన బీజేపీ నాయకులు.**












చర్చ :- అశ్వారావుపేట.పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని బీజేపీ నాయకులు కొనియాడారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రతిరోజూ ప్రజల కోసం పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకుని, ఆయన జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. బీజేపీ 17వ వార్డు కౌన్సిలర్ పమిడి గీతాశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి పమిడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

హెల్త్ క్యాంప్‌లో పారిశుధ్య కార్మికులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. విధుల్లో భాగంగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై సూచనలు అందించారు. నిరంతరం ప్రజల మధ్య పనిచేసే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాయకులు సూచించారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు.

ప్రజలు నిద్రలేవకముందే విధుల్లోకి చేరి రోడ్లు, కాలనీలు, ప్రధాన కూడళ్లు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్లు తినిపించి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పమిడి గీతాశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి పమిడి లక్ష్మీనారాయణ పారిశుధ్య కార్మికుల పట్ల తమ గౌరవాన్ని చాటుతూ వారి కాళ్లు కడిగి, ఆ నీటిని నెత్తిన జల్లుకుని వినూత్నంగా సత్కరించారు. ఈ ఘటన కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ సేవలను గుర్తించి గౌరవించడం పట్ల పారిశుధ్య కార్మికులు భావోద్వేగానికి గురై నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ సేవా భావాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని వివిధ వర్గాలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని బీజేపీ నాయకులు తెలిపారు. సమాజ నిర్మాణంలో ప్రత్యక్షంగా భాగస్వాములవుతున్న పారిశుధ్య కార్మికులను గౌరవించడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. భవిష్యత్తులోనూ ప్రజా సంక్షేమం, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్, మండల ప్రభారీ ఉడతనేని విశ్వేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి రాయుడు ఆంజనేయులు, మండల కార్యదర్శి మేడవరపు కృష్ణ చైతన్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్వీటీ కొండ, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు తానికొండ రాంబాబు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తంబళ్ల రవి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొట్టిపూళ్ల దుర్గా శ్రీనివాస్, జిల్లా సెల్ కన్వీనర్ సొలస పుష్కర్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావిక్రింది కుమార్ రాజా, శీమకుర్తి సుబ్బారావు, సోమిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ములగచర్ల సాయి కృష్ణ, పమిడి అప్పారావు, పమిడి సహదేవ్, దమ్మపేట మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా భద్రాద్రి జిల్లా కన్వీనర్ నాగుల చందు తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్ జీ పథకంతో గ్రామాల అభివృద్ధి

**మూకమామిడిలో ఫామ్ పాండ్ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ ఆదిలక్ష్మి.**



చర్చ :- అశ్వరావుపేట. ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో వీబీజీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) పథకంలో భాగంగా చేపట్టనున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు పని ముట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు స్థానికంగా కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు వివిధ పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. వీబీజీ రామ్ జీ పథకం ద్వారా గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు పని అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల వర్షాకాలంలో కురిసే నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని, తద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో సాగునీటి లభ్యత మెరుగుపడి వ్యవసాయానికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి ప్రజలకు, రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అర్హత కలిగిన ప్రతి ఉపాధి హామీ కూలీకి 125 రోజుల పని కల్పించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

కూలీలు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఏ తాటి సత్యం, ఉపాధి హామీ సిబ్బంది గడ్డం వెంకటేష్, కిసారి గోపాలరావు, రామాంజోగి, రాజబాబు, రవి, గ్రామ పెద్దలు, మహిళా కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఎస్సై బాలస్వామికి ఎమ్మెల్యే జారె ఘన సన్మానం

**ఉత్తమ సేవా పథకం అందుకున్న సందర్భంగా అభినందనలు.**






చర్చ :- దమ్మపేటదమ్మపేట పోలీస్‌స్టేషన్‌లో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బాలస్వామి ఉత్తమ సేవా పథకం అందుకున్న సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆయనను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బాలస్వామిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, సేవలకు గుర్తింపుగా ఉత్తమ సేవా పథకం అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవార్డు బాలస్వామి సేవలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. భవిష్యత్తులోనూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఉత్తమ సేవా పథకం అందుకున్న బాలస్వామికి ఎమ్మెల్యే మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని బాలస్వామిని అభినందించారు.

# రైతులకు సరిపడా కరెంట్ అందించాలని బి ఆర్ ఎస్ డిమాండ్



చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ మండలం పందిల్లా గ్రామం లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో కరెంట్ కోతల వలన వరి పంటకు సరి పడే నీళ్లు అందాక ఎండుతున్న వరి పోలాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కరెంట్ కోతలు కాంగ్రెస్ కాలం లో రైతులకు కష్టాలు తప్పవ రైతులు నమ్మి కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే నట్టేట్ట ముంచుతున్నారు అని బి ఆర్ యస్ పార్టీ ఆరోపించారు రైతులు అనేక పెట్టుబడులు పెట్టి వరి పంట వేస్తె కాంగ్రెస్ ప్రభుత్వం సరి పడే కరెంట్ అందించకపోతుంది దానివలన చేతికి వచ్చిన పంట నష్టపోవలిసి వస్తుంది కనీసం బావిలో ఉన్న నీళ్లు అన్న పొలానికి పారించుకుందాం అనుకుంటే అ నీళ్ళు కూడా కరెంట్ రాక అందాక పోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 24 గంటల విధ్యుత్ అందిస్తాం అని హామీలు గుప్పించినారు కనీసం అందులో సగం కరెంట్ ను సరఫరా చేయలేక పోతుంది రోజుకు ఏడు ఎనిమిది గంటలు ఇస్తే ఇచ్చిన కరెంట్ ను కూడా ట్రిప్ చేస్తే ఎక్కడ పొలాశీ పారుతుందని ప్రశ్నినిస్తున్నాం కాంగ్రెస్ పరిపాలన లో ధోని నిశీదేది లేదు దొయ్య పరేది లేదు అన్న సామెత లాగా ఉంది వ్యవసాయానికి సరిపడే కరెంట్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు అందరూ సబ్ స్టేషన్ల దగ్గర రోడ్లు ఎక్కి పోరాటం చేస్తుంటే కనీసం ప్రభుత్వం మేలుకొని పరిస్థితి లేదు ముఖ్యమంత్రి ప్రతి బహిరంగ సభల్లో రైతుల గురించి మాట్లాడుతారు కానీ చేతల్లో మాత్రం చూపించడం లేదు రైతులు అడుగు అడుగున కష్టాలు పడుతున్నారు కానీ ప్రభుత్వం మాత్రం పట్టించుకునే పరిస్థితి లేదు కనీసం ఇప్పటికైన ప్రభుత్వం పట్టించుకోని వ్యవసాయానికి సరిపడే కరెంట్ ను అందించలని డిమాండ్ చేస్తున్నాం లేకుంటే రైతుల పక్షాన నిలబడి బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తుంది అని ప్రభుత్వన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి ఆలుమల్ల నర్సింహా రెడ్డి అయిలేని గాల్ రెడ్డి బత్తుల కొమురయ్య గవ్వ హనుమశీత రెడ్డి రాజీ రెడ్డి పాలుగోన్నారు.

# హుస్నాబాద్‌లో 'రావణవధ' కార్యక్రమం వద్దు.



చర్చ:- హుస్నాబాద్:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో దసరా సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో రావణుడి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని నిషేధించాలని కౌన్సిలర్ గాదెపాక రవీందర్ కోరారు. పర్యావరణానికి విఘాతం కలిగించే బాణాసంచా వినియోగంతోపాటు ప్రజల మనోభావాలను దెబ్బతీసే కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. హుస్నాబాద్ జనజాగృతి కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రావణుడిని అవమానించేలా దిష్టిబొమ్మ దహనం చేయడం సముచితం కాదన్నారు. రావణవధ సందర్భంగా పెద్దఎత్తున టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలను నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, బీఎస్పీ నాయకుడు భూమిని బాబు, ప్రజా సంఘాల నాయకులు మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, గడిపి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం




హైదరాబాద్: హైదరాబాద్‌లో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారి ంది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజీనామా చేయాలని డిమాండ్‌దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన 'చలో లోక్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు. "దేశవ్యాప్తంగా ఓటు హక్కును కాపాడుకోవడానికి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాహుల్ గాంధీ చేస్తున్న నిరసనకు మాతో పాటు దేశంలోని ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. వెంటనే బీజేపీ స్పందించి ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్?తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నాం"- తెలంగాణ మంత్రులుమంత్రుల అరెస్ట్‌తో లోక్‌భవన్ ప్రాంగణం మరింత ఉద్రిక్తంగా మారింది. రాజ్యాంగబద్ధమైన సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని, ప్రశ్నించే గొంతులను పోలీసులతో నొక్కేయాలని చూస్తోందని అరెస్ట్? అయిన నాయకులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంత్రి సీతక్క ఇలాకాలో ఇసుక లారీ బీభత్సం.. సీఆర్పీఎఫ్ డీసీఎంను ఢీకొట్టి ఆపె.



ములుగు : మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలో ఇసుక అక్రమ ఇసుక తవ్వకాల వ్యవహారం ఇప్పటికే తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. అక్రమ ఇసుక మాఫియాకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన యువకులపై పోలీసులు గతంలో కేసులు కూడా నమోదు చేశారు. ములుగు ఇసుక మాఫియా బీభత్సం సృష్టిస్తోంది. హై స్పీడ్‌లో ఉన్న ఓ ఇసుక లారీ ములుగు జిల్లా పస్రా తాడ్వాయి మధ్య అటవీ శాఖ చెక్‌పోస్ట్ సమీపంలో రెండు వాహనాలను ఢీకొ ట్టింది. ఇసుక లారీ జవాన్లు ప్రయాణిస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టి.. ఆగకుండా వెళ్లి రెవెన్యూ శాఖకు చెందిన కారును కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు జవాన్లు మృతి చెందగా.. మరో ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు పరారైన లారీ డ్రైవర్ కోసం గాలింపు ముమ్మరం చేశారు.

# ఏసీబీ వలకు చిక్కిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి.. రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టివేత



ఖానాపూర్ ( నిర్మల్ ) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ రేంజ్ అటవిశాఖాది ,కారి లంచం తీసుకుంటూ ఏసీబీఅధికా రులకు పట్టుబడ్డారు. టింబర్ డిపో లైసెన్స్ రెన్యూవల్‌తో పాటు డిపో పై ఎలాంటి నివేదికను ఉన్నతా ధికారులకు అందజేయ కుండా ఉండేందుకు సెక్షన్ అధికారి అయిండ్ల రవీందర్‌ను డిపో యజమాని సంప్రదించాడు. దీంతో లంచం డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. గురువారం సెక్షన్ అధికారి రూ. 12 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# తెలంగాణలో స్థానికత అంశం - మరోసారి స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు



హైదరాబాద్ :తెలంగాణ స్థానికత విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరో సారి స్పష్టత ఇచ్చింది. తెలంగాణలో స్థానిక రిజ ర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరిగా ఉం డాలని పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలం గాణ స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యా భ్యాసం తప్పనిసరి నిబంధనను సవాల్ చేస్తూ జెల్ల అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటి షన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్? వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసి ంది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష(నీట్)కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదువుకుం టేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను మరోసారి అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. అసలు కథ మొదలైంది ఇక్కడ : వైద్య విద్యలో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు స్వరాష్ట్రం తెలంగాణలో చదివి ఉండాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులను జారీ చేసింది. అప్పుడే కొంతమంది విద్యార్థులు ఈ అంశంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయగా, నిబంధనలను తప్పుబడుతూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌ల ధర్మాసనం అన్ని అంశాలను పరిగణించి కొద్ది రోజుల పాటు తీర్పును రిజర్వ్ చేసింది. ఆగస్టు 05న వాదనలను విన్న అనంతరం విచారణను ముగిస్తున్నట్లు తెలిపిన న్యాయస్థానం, ఇంకేమైనా వాదనలుంటే ఆగస్టు 8లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని ఇరు వర్గాలను ఆదేశించింది. ప్రభుత్వంపై సీజేఐ ఆగ్రహం : స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని జస్టిస్ గవాయ్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనంతో చెప్పారు.

## అధినాయకుడి తీరు నచ్చకే.. వైసీపీ వీడుతున్న నేతలు: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, అక్టోబర్ 08:** ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఫలితాలు మాత్రం ఏకపక్షంగా ఉంటాయని భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కూటమి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. గురువారం భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన దాదాపు 200 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. కండువా కప్పి వారిని పార్టీలోకి ఎమ్మెల్యే గంటా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి చూసి అనేక మంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వైసీపీ అధినాయకుడు తీరు, వ్యవహార శైలి నచ్చక ఆ పార్టీని విడుతున్నారని అన్నారు. ఈ చేరికలు ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరెన్నో చేరికలు ఉంటాయని వివరించారు. వైసీపీ ఖాళీ అవుతుందని తాను ముందే చెప్పానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ క్యాడర్, లీడర్లు అంతా సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. భీమిలి ఓ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి తరహాలో అభివృద్ధి చెందుతోందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని వివరించారు. అలాగే అనేక ఐటీ కంపెనీలు వచ్చాయి.. వస్తున్నాయని గంటా శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమలోని అనంతపురం వరకు ఆ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. తాజాగా భీమిలి నియోజకవర్గంలో కొన్ని వందల

## 'పోలవరానికి నిధుల కొరత రాకుండా చూడండి'.

**ఢిల్లీ, అక్టోబర్ 8:** దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. (గురువారం) పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. అందులో భాగంగా కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. పలు కీలక అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పోలవరం పనుల ప్రగతిని, అలాగే ఇటీవల రూ.30 వేల కోట్లతో చేపట్టిన జల్ జీవన్ మిషన్–అమరజీవి జలధార పనుల వివరాలను కేంద్ర మంత్రికి వివరించారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో సుదీర్ఘంగా పెండింగులో ఉన్న పలు అంశాలను పరిష్కరించాలని కోరారు. ఆ రెండు రాష్ట్రాల్లో పోలవరం నిర్మాణంలో భాగంగా



చేపట్టాల్సిన ప్రొటెక్టివ్ ఎంబాంక్‌మెంట్స్ పనులకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉందనే కారణంతో అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ ప్రస్తుతం అబేయన్స్‌లో ఉన్నప్పటికీ.. దాన్ని శాశ్వతంగా ఉపసంహరించాలని విజ్ఞప్తి చేశారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి ఒప్పించాలని కోరారు. ఈ మేరకు కేంద్ర జల మంత్రిత్వ శాఖ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీ స్‌గఢ్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మూడు రాష్ట్రాల విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పరస్పర సహకారం, సమన్వయం, ఇచ్చి పుచ్చుకునే ధోరణితో సమస్యను సామ రస్యంగా పరిష్కరించుకోవచ్చని సీఎం చంద్ర బాబు అభిప్రాయపడ్డారు. పోలవరం ప్రాజెక్టు వద్ద 41.15 మీటర్ల కాంటూరు వరకు నీటిని నిలిపేందుకు అవసరమైన పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను త్వరితగతిన చేపడుతున్నట్టు కేంద్ర మంత్రికి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత ప్రాధాన్యతనిస్తున్నామో... నిర్వాసితుల సమస్యల పరిష్కారం.. పునరావాస పనులకూ అంతే ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. పోలవరానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు. అలాగే పోలవరం వద్ద 45.72 మీటర్ల కాంటూరు వరకు నీటిని నిలిపేందుకు తీసుకోవాల్సిన చర్యలు.. చేపట్టాల్సిన పనులపైనా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు చర్చించారు. గోదావరి నది నుంచి వేల టీఎంసీల వరద జలాలు సముద్రంలో వృధాగా కలిసిపోతున్నాయని.. ఆ నీటిని సద్వినియోగం చేసుకునేలా పట్టిసీమ ద్వారా నీటిని తరలిస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇటీవలే ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్–అమరజీవి జలధార పనులను ప్రారంభించామని సీఎం తెలిపారు. కోరారు. ఈ సమావేశంలో నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాలను కూడా కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు.

## నెల్లూరులో 15 ప్రభుత్వ హైస్కూళ్ల ఆధునికీకరణ:

**నెల్లూరు, అక్టోబర్ 8:** గొడ్డలి ప్రభుత్వం మూసేసిన వీఆర్సీ ఆధునికీకరణలో విద్యా యజ్ఞం ప్రారంభించానని మంత్రి నారాయణ అన్నారు. అదే స్ఫూర్తితో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్ఎస్ఆర్ స్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. (గురువారం) ఆర్ఎస్ఆర్ స్కూల్‌లో టీచర్స్, పేరెంట్స్, విద్యాకమిటీ ఆత్మీయ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూలాపేటలోని డీఎస్ఆర్ స్కూల్‌ను దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి రాజకోట తరహాలో నిర్మించారన్నారు. దాతల సహకారంతో సిటీలోని మరో 15 ప్రభుత్వ హైస్కూల్స్‌ను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. 'గుడిసెలో పుట్టాను.. కష్టాల్లో పెరిగాను.. చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాను. హరనాథపురం నుంచి వీఆర్సీ వరకు కాలినడకన వెళ్లి చదువుకున్న రోజులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. మా నాన్న ప్రైవేట్ బస్ కండక్టర్‌గా పనిచేసి తెచ్చిన జీతంతోనే కుటుంబం గడిచేది. బాగా



చదివి పేదరికాన్ని జయించాలని అప్పుడే నిర్ణయించుకున్నా. అందుకే పేద విద్యార్థులకు విద్య అనే శాశ్వత ఆస్థిని పంచాలని నిర్ణయం తీసుకున్నా' అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

పేద పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య: ప్రశాంతి రెడ్డిఆర్ఎస్ఆర్ స్కూల్‌ను ఆధునికీకరించే బాధ్యత వీపీఆర్ ఫౌండేషన్‌కు అప్పగించారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మంత్రి ఆలోచనలకు అనుగుణంగా స్కూల్‌ను తీర్చిదిద్దామని చెప్పారు. నారాయణ విద్యాసంస్థలకు మించి ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్న మంత్రికి అభినందనలు తెలియజేశారు. నారాయణ నెల్లూరులో ఉండటం మన అదృష్టమన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016లో వీపీఆర్ విద్యని కార్పొరేట్ తరహాలో ప్రారంభించామని.. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామని ప్రశాంతి రెడ్డి వెల్లడించారు.

## ఏపీ పోర్టుల అభివృద్ధిపై మహారాష్ట్ర మంత్రి ప్రశంసలు.. ల్యాండ్ లార్డ్ మోడల్‌పై ఆసక్తి



**అమరావతి, అక్టోబర్ 8:** మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో మహారాష్ట్ర పోర్టులు, మత్స్యశాఖ మంత్రి నితేష్ రాణే భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పోర్టుల అభివృద్ధి, పురోగతిపై ఇరువురు మంత్రులు విస్తృతంగా చర్చించారు. (గురువారం) సచివాలయంలోని ఆర్ అండ్ బీ, ఐ అండ్ ఐ శాఖ కార్యాలయానికి విచ్చేసిన నితేష్ రాణేకు.. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, సీఈ రాఘవరావు, ఇతర ఉన్నతాధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ లాండింగ్ సెంటర్లు, పీపీపీ విధానం, నూతన మారిటైమ్ పాలసీపై మహారాష్ట్ర ప్రతినిధి బృందానికి ఏపీ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దేశంలోనే ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం ల్యాండ్ లార్డ్ మోడల్‌లో 3 గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల అభివృద్ధిపై మంత్రి నితేష్ రాణే ప్రశంసలు కురిపించారు. ప్రభుత్వ పోర్టుల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రైవేట్ సంస్థలకు ఆపరేషన్లు అప్పగించే ఏపీ విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని మహారాష్ట్ర మంత్రి అన్నారు. ఒక్కో గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు సుమారు రూ.4,500 కోట్ల పెట్టుబడితో 2027 నాటికి పోర్టుల నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ వంటి సముద్రతీరం లేని రాష్ట్రాల ఎగుమతులు, దిగుమతులకు ఏపీ పోర్టులు కీలకంగా మారతాయన్నారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్‌బిల్డింగ్ అభివృద్ధి.. కాకినాడలో షిప్‌బిల్డింగ్ ప్రతిపాదన పురోగతిలో ఉందని ఏపీ మంత్రి తెలిపారు.

## గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు పొడిగించడం శుభపరిణామం



**బాపట్ల, అక్టోబర్ 8:** గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు పొడిగించడం శుభపరిణామమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. దీని ద్వారా 28 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈరోజు(గురువారం) పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన హోంమంత్రి.. రూ.75 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి సీఎం 24 గంటల పాటు పని చేస్తున్నారన్నారు. గత గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన డీఎస్సీలోనే తాను కూడా ఉపాధ్యాయురాలిని అయ్యానని హోంమంత్రి అన్నారు. గంజాను తరిమికొట్టాలని ఈగల్ టీంను ఏర్పాటు చేశామన్నారు. చాలా మంది తల్లులు తమ పిల్లలు గంజాయికి అలవాటుపడ్డారని ఫోన్లు చేస్తున్నారని.. వారి కోసం రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గొడ్డలి పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీయకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి, భద్రతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## బీసీల రిజర్వేషన్లపై పూర్తి స్పష్టతతో ఉన్నాం - 34 శాతానికిపైగా స్థానాలిస్తాం

**అమరావతి, అక్టోబర్ 8:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల అంశంలో పూర్తి స్పష్టతతో ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన లోకేశ్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించిన లోకేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటించారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా, పార్టీ పరంగా మాత్రం బీసీలకు 34శాతం పైగా స్థానాలు ఇచ్చి తీరుతామని తేల్చిచెప్పారు. టీడీపీ అంటేనే బీసీల పార్టీ అన్న లోకేశ్ రిజర్వేషన్లు ఖరారు కాకుండా అభ్యర్థిని ప్రకటించిన ఘనత గొడ్డలి పార్టీకే దక్కిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల పట్ల ఆ పార్టీ ఎంత అవగాహనారాహిత్యంతో ఉందో దీన్నిబట్టే అర్థమవుతోందన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీపై సమీక్షిస్తాం: బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ చేస్తున్న కుట్రలను అందరూ చూస్తున్నారన్న లోకేశ్, ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకూ వెళ్లారని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా వైఎస్సార్సీపీ చేస్తున్న కుట్రలపై పోరాటంలో భాగంగానే తాము సుప్రీంకోర్టు వరకూ వెళ్లామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత కాలపరిమితి పూర్తైన నామినేటెడ్ పదవుల భర్తీపై సమీక్షిస్తామని అన్నారు. పని చేసినవారికే నామినేటెడ్ పదవుల రెన్యూవల్ ఉంటుందని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆనందపు రం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం చంద్ర బాబు చేస్తున్న అభివృద్ధి చూసి కూటమి లో చేరుతున్నారని ఈ సందర్భంగా గంటా అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కూటమి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అన్నివేళలా వర్తించదని సరైన వివరాలుంటే అంతకు మించొచ్చని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే.



## చంద్రబాబు వాటర్ మ్యాన్ కాదు.. అంతా ఆర్భాటమే

**విజయవాడ:** లక్ష కోట్లతో భారీ హార్టికల్చర్ హబ్ కు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం కరవ పరిస్థితులను ప్రభుత్వం విస్మరిస్తోందన్న శ్రీకాంత్ రెడ్డి తోటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శదఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమలో లక్ష కోట్ల రూపాయల భారీ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు, ప్రభుత్వం తీవ్ర కరవు పరిస్థితులను విస్మరిస్తోందంటూ వైసీపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటిలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నమయ్య జిల్లాలో 78.7 శాతం వర్షపాతం లోటు ఉందని, నీళ్లు లేక 800 అడుగుల లోతుకు బోర్లు వేసినా రైతులు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి, నిమ్మ తోటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా, లక్ష కోట్ల హబ్ పేరుతో ప్రచార ఆర్భాటాలు చేస్తోందని ఆరోపించారు. "చంద్రబాబు వాటర్ మ్యాన్ కాదు, ఆయన అసలైన డ్రాట్ మ్యాన్ (కరవు మనిషి)" అని శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టమాటా, మిర్చి, ఉల్లి, అరటి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతుంటే, ప్రభుత్వం బస్సు యాత్రలు, హెలికాప్టర్ పర్యటనలకు కోట్లు ఖర్చు చేస్తోందని విమర్శించారు. నష్టపోయిన



ఖరీఫ్ పంటలకు ఎకరాకు రూ. 25,000, సాగు చేయని భూములకు రూ. 15,000 తక్షణమే పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యాన పంటలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, కరవు మండలాలను గుర్తించాలని కోరారు. ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ రూపురేఖలు మారుస్తామని చెబుతోంది. 2029 నాటికి మూడు దశల్లో పూర్తిచేయనున్న ఈ హబ్ ద్వారా 9.6 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఉద్యాన పంటల ఉత్పత్తిని రెట్టింపు చేస్తామని ప్రకటించింది. ఏదిఏమైనా, ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలపై దృష్టి సారిస్తుంటే, తక్షణమే రైతులను ఆదుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ముక్త్యాల టు మచిలీపట్నం - 168 కి.మీ కొత్త జలమార్గం - రూ.1,700 కోట్లతో భారీ ప్రాజెక్టు



**ఎన్టీఆర్ జిల్లా** ముక్త్యాల నుంచి మచిలీపట్నం వరకు భారీ జలమార్గాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా అడుగులు వేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో సుమారు రూ.1,700 కోట్ల వ్యయంతో ఈ జలరవాణా ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర జలరవాణా అథారిటీ సమర్పించిన ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్)ని పరిశీలించిన జాతీయ జలరవాణా అథారిటీ ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా కొన్ని మార్పులు సూచించి, షరతులతో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్ఓసీ) జారీ చేసింది. రవాణా ఎలా? : ఈ జలమార్గం మొత్తం 168 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ముక్త్యాల వద్ద ఈ మార్గం ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి ప్రకాశం బ్యారేజి వరకు 82 కిలోమీటర్ల మేర నది గుండా ప్రయాణిస్తుంది. ఆ తర్వాత బ్యారేజి నుంచి బందరు కాలువ మీదుగా మచిలీపట్నం వరకు 86 కిలోమీటర్ల మేర రవాణా సాగుతుంది. ఈ భారీ ప్రాజెక్టుపై చర్చించేందుకు ఏపీ జలరవాణా అథారిటీ ఛైర్మన్ శివప్రసాద్, చీఫ్ ఇంజినీరు రాఘవరావు, మేనేజర్ కల్యాణ చక్రవర్తి ఇటీవల ఢిల్లీ వెళ్లారు. అక్కడ కేంద్ర జలరవాణా అథారిటీ సీఈవో సుశీల్‌కుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమై ప్రాజెక్టు ప్రణాళికను వివరించారు.

# పాక్ టెర్రరిజాన్ని సృష్టించింది- ఇప్పుడే అదే దాన్ని వెంటాడుతోంది



**న్యూఢిల్లీ:** ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్‌పై భారత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఉగ్ర వాదం పట్ల పాక్ ద్వంద్వ వైఖరిని అంతర్జాతీయ సమా జం ముందు ఎండగట్టింది. పాకిస్థాన్ తాను సృష్టించిన ఉగ్రవాదంపై ఇప్పుడు పూర్తిగా నియ ంత్రణను కోల్పోయిందని ఎద్దేవా చేసింది. ఆ ఉగ్రవాదం ఇప్పుడు తన సృష్టికర్తనే (పాక్‌ను ఉద్దేశించి) హింసాత్మకంగా వెంటాడుతోందని పేర్కొంది. ఈ దారుణమైన వాస్తవాన్ని పాక్ నాయకత్వమే బహిరంగంగా అంగీకరిస్తోందని తెలిపింది. అదే సమయంలో ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే దేశాలపై ప్రపంచవ్యాప్తంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని భారత్ గట్టిగా కోరింది. ఈ మేరకు న్యూయార్క్‌లో జరిగిన ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావ ేశంలో భారత ఐరాస మిషన్ ఫస్ట్ సెక్రటరీ రఘూ పూరీ వ్యాఖ్యానించారు. అవన్నీ కట్టుకథలే : భారత్‌మరోవైపు, భారత్‌తో 2025లో జరిగిన ఘర్షణల్లో తామే విజయం సాధించామని పాక్ వ్యాఖ్యానించడంపైనా రఘూ పూరీ స్పందించా రు. ఇవన్నీ పాకిస్థాన్ చెబుతున్న కట్టుకథలని కొట్టిపారేశారు. బాంబులతో ధ్వంసమైన ఎయిర్‌ఫీల్డ్‌లు, గుంతలు పడిన రన్‌వేలు పాక్‌కు విజయంగా కనిపిస్తే, దాన్ని వారు తప్పకుండా ఆస్వాదించవచ్చని ఎద్దేవా చేశారు. పాకిస్థాన్ చెబుతున్న మాటలన్నీ అసత్యాలేనని చెప్పారు. కట్టు కథలు అల్లడం, తప్పుడు సమాచారం, దుష్ప్రచారాన్ని వ్యాప్తి చేయడం కాకుండా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి పాక్ ఇంత కృషి చేసి ఉంటే ప్రపంచం మరింత మెరుగ్గా ఉండేదన్నారు. కానీ పాక్ ప్రభుత్వం గురించి ఇంతక ంటే ఎక్కువ ఆశించలేమన్నారు. మైనారిటీ హక్కుల విషయంలో ఇస్లామాబాద్ కపట వైఖరిని ఎండగట్టారు. దాయాది దేశం మత తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపి ంచారు. "పాకిస్థాన్ తనను తాను ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ముందున్న దేశంగా, బాధితురాలిగా ప్రదర్శించుకుంటోంది. కానీ, ఆ దేశమే ఉగ్రవాదాన్ని సృష్టించింది. ఇప్పుడు దానిపై నియంత్రణ కోల్పోయింది. ఈ విషయాన్ని ఇటీవల పాకిస్థాన్‌లోని ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి బట్టబయలు చేశారు. దురదృ ష్టవశాత్తు 13 కోట్ల జనాభా ఉన్న తమ రాష్ట్రానికి ముప్పు పొరుగు దేశాల నుంచి కాకుండా, పొరుగు రాష్ట్రాల నుంచే ఎక్కువగా వస్తోందని వ్యాఖ్యానించారు. అలాగే ఇదే విషయంపై 2018లో ఆ రాష్ట్ర సీఎం తండ్రి, పాక్ మాజీ ప్రధాని సైతం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒకేసారి కుందేళ్లతో పరుగెత్తుతూ, మరోవైపు వేట కుక్కలతో వేటాడలేరు. వాస్తవానికి ఎల్లప్పుడూ దాయలేరు"- రఘూ పూరీ, భారత ఐరాస మిషన్ ఫస్ట్ సెక్రటరీ "పహల్గాం బాధితులను మతం అడిగి మరి చంపేశారు. అందువల్ల పాక్ మత విద్వేషాన్ని ఎదుర్కొంటున్నామని చెబుతూనే, ముఖ్యంగా సీమాంతర ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతోంది. అలాగే సీమాంతర ఉగ్రవాదం కొనసాగడానికి, వృద్ధి చెందడానికి వీలు కల్పిస్తోంది. ఇదొ చాలా విడ్డూరంగా ఉంది. జైషే మహ్మద్ అధిపతి మసూద్ అజార్ కోసం పాకిస్థాన్ ప్రకటించిన రివార్డు పెంపు హాస్యాస్పదం. ఈ పెంపుతో రివార్డు కేవలం 50 లక్షల పాకిస్థానీ రూపాయల నుంచి 70 లక్షలకు మాత్రమే పెరిగింది. భారత్‌పై జరిగిన అనేక దాడులకు సూత్రధారి అయిన మసూద్ అజార్‌ను పట్టుకున్న వారికి రివార్డు ప్రకటించడం ద్వారా, పాకిస్థాన్ ఉగ్రవాదానికి తమ ప్రభుత్వం ఇస్తున్న మద్దతును కప్పిపుచ్చుకుంటోంది.

## ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



**ఢిల్లీ, సెప్టెంబర్ 28):** ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇతరులకు మార్గదర్శకాలు ఇచ్చే ముందు మనం అద్దంలో చూసుకోవాలని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ పవర్ ఫుల్ కామెంట్స్ చేశారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ల కాలయాపనపై విచారణ సందర్భంగా న్యాయవ్యవస్థపై విమర్శలు చేశారు. కోర్టుల్లో ఆయా పెండింగ్ కేసులను గుర్తు చేస్తూ ఫిరాయింపుల నిరోధక చట్టం విచారణపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాప్రతినిధుల అనర్హత పిటిషన్లపై ఆలస్యంపై ఈ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బాగ్చీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్పీకర్లకు కఠిన కాలపరిమితి విధించే ముందు కోర్టుల్లో ఉన్న కేసుల పెండెన్సీని కూడా గుర్తించాలని వ్యాఖ్యానించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్లు ఏళ్ల తరబడి నిర్ణయం తీసుకోకపోవ డంపై (సోమవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశించినా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. శాసన వ్యవస్థ ఆలస్యాన్ని ప్రశ్నించే సమయంలో కేసుల ప్రక్రియ వేగవంతం కావాలని జస్టిస్ బాగ్చీ స్పష్టం చేశారు.

## 'నిఠారీ' హత్యల నిర్దోషి సురీందర్ కోలీ.. హరిద్వార్‌లో ఆత్మహత్య



**డెహ్రాడూన్:** ఒకప్పుడు 'నిఠారీ రాక్షసుడు'గా ముద్రపడి, సంచలనం సృష్టించిన 2006 నాటి హత్యల కేసులో నిర్దోషిగా విడుదలైన సురీందర్ కోలి (ాబతీఅఅనవతీ ఖశీశ్రీఱ) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఒక టీస్టాల్ లోపల ఉరికి వేలాడుతూ అనుమానాస్పద స్థితిలో అతడి మృతదేహం కనిపించింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడున్న ఆధార్ కార్డ్ ఆధారంగా మృతుడిని సురీందర్ కోలిగా గుర్తించారు. గత ఏడాది సుప్రీంకోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసిన తర్వాత, గత కొంతకాలంగా హరిద్వార్‌లో టీ అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. అతడి మృతిపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. కాగా, 2006 డిసెంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా సెక్టార్ 31లోని డీ 5 బంగ్లా పక్కన ఉన్న కాలువ వెనుక ప్లాస్టిక్ సంచులలో కుక్కిన 16 మానవ పుర్రెలు, ఎముకలు, దుస్తులను పోలీసులు కనుగొన్నారు. సమీపంలోని నిఠారీ గ్రామానికి చెందిన పేదలు, కూలీల కుటుంబాలకు చెందిన పిల్లలు అదృశ్యమవుతున్నట్లు స్థానికులు చాలా కాలంగా ఫిర్యాదులు చేశారు. అయితే వారి ఆందోళనలను పోలీసులు తొలుత పట్టించుకోలేదని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు పాయల్ అనే యువతి అదృశ్యంపై పోలీసులు దర్యాప్తు చేశారు. ఆమె మొబైల్ ఫోన్‌ను స్థానికుడైన రిక్షా వ్యక్తి వద్ద గుర్తించారు. డి-5లో నివసించే వ్యక్తి ఆ మొబైల్ ఫోన్ తనకు ఇచ్చినట్లు అతడు చెప్పాడు. ఆ ఇల్లు వ్యాపారవేత్త మొనిందర్ సింగ్ పాంధర్‌కు చెందగా, సురీందర్ కోలి అక్కడ పనివాడిగా ఉన్నాడు. పోలీసులు ఆ ఇంట్లో సోదాలు చేయగా 19 మంది పిల్లల హత్యలు, నరమాంస భక్షణకు సంబంధించిన ఆధారాలు లభించాయి.

## సీఎం అయ్యాక నన్ను స్టింగ్ ఆపరేషన్‌తో ఇరికించే ప్రయత్నం..



**కర్ణాటక :** తన వద్ద ఫొటోలు, పత్రాలు ఉన్నాయని వెల్లడి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ప్రకటన స్టింగ్ వెనుక ఉన్నవారు ఎవరో తెలుసన్న సీఎం అధి కారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక తనతో పాటు మరికొందరిపై స్టింగ్స్ జరుగుతున్నాయని ఆరోపణ కర్ణాటక ముఖ్య మంత్రి డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు చేశారు. తాను సీఎం అయిన తర్వాత తనను స్టింగ్ ఆపరేషన్‌లో ఇరికించేందుకు ప్రయత్నం జరిగిందని చెప్పారు. దీనికి సంబంధించిన ఫొటోలు, పత్రాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారో తనకు తెలుసని అన్నారు. ఢిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడిన శివకుమార్.. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత కొందరు వ్యక్తులు తనను కలిశారని చెప్పారు. వారెవరో, ఎవరి కోసం వచ్చారో తనకు తెలుసన్నారు. "నన్ను ఇరికించేందుకు ప్రయత్నం చేశారు. నా వద్ద ఫొటోలు ఉన్నాయి. ఈ స్టింగ్ ఆపరేషన్ల వెనుక ఉన్న వ్యక్తి ఎవరో నాకు తెలుసు" అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు శివకుమార్ వెల్లడించారు. తనను కలిసిన వ్యక్తులకు సంబంధించిన పత్రాలను భద్రపరిచినట్లు చెప్పారు. అయితే ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు బయటపెట్టలేనన్నారు. "వాళ్లు ఏం మాట్లాడేందుకు వచ్చారు? ఎలా వచ్చారు? ఎవరిని కలిశారు? అన్నీ నాకు తెలుసు. దీని వెనుక ఎవరు ఉన్నారో కూడా తెలుసు" అని శివకుమార్ అన్నారు. ప్రభుత్వ అధికారులను కూడా ఇలాంటి ఉచ్చుల్లోకి లాగవచ్చని హెచ్చరించిన ఆయన.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. తన చుట్టూ మూడు స్థాయిల్లో వ్యక్తులు ఉంటారని, కొందరిని ప్రత్యేకంగా నియమించినట్లు తనకు సమాచారం ఉందని ఆరోపించారు. తనపైనే కాకుండా మరికొందరిపైనా స్టింగ్ ఆపరేషన్లు జరుగుతున్నాయని శివకుమార్ ఆరోపించారు. వాటి వెనుక ఎవరు ఉన్నారు? వాటికి నిధులు ఎవరు సమకూరుస్తున్నారు? అన్న సమాచారం తన వద్ద ఉందని చెప్పారు. తన ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మంత్రులను లక్ష్యంగా చేసుకుని స్టింగ్ ఆపరేషన్లు జరిగే అవకాశం ఉందని ఇటీవల కేబినెట్ సమావేశంలో శివకుమార్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శివకుమార్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హెచ్.డీ. కుమారస్వామి ప్రశ్నలు లేవనెత్తారు. కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. స్టింగ్ ఆపరేషన్లు నిర్వహించి వాటకుమారస్వామి ప్రశ్నలు చేయడం కాంగ్రెస్‌కు గతంలోనూ అలవాటేనని ఆరోపించారు. బీజేపీ నేత ఆర్. అశోక్ కూడా శివకుమార్ గతంలో ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్నందుకే ఇప్పుడు ఆందోళన చెందుతున్నారని విమర్శించారు.

# కల్కాజీ, బస్సు ఘటనల కలకలం.. ఢిల్లీ అత్యాచారాలపై సుప్రీంకోర్టు సీరియస్



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ప్రాంతం (ఢిల్లీ-ఎన్సీఆర్)లో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న లైంగిక దాడుల ఘటనలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులను సుమోటోగా స్వీకరించి, ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) నమోదు చేయాలని నేడు ఆదేశించింది. జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కల్కాజీ మందిర్ సమీపంలోని పార్కులో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం, కదులుతున్న స్లీపర్ బస్సులో మరో బాలికపై లైంగిక దాడి వంటి ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. జాతీయ రాజధాని ప్రాంతంలో వరుసగా జరుగుతున్న లైంగిక దాడులు, మహిళల భద్రతకు సంబంధించి శాంతిభద్రతల యంత్రాంగం, ప్రభుత్వ అధికారుల పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. గౌరవంగా, ఎలాంటి భయం లేకుండా జీవించే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులో అంతర్భాగమని గుర్తుచేసింది. బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందని వ్యాఖ్యానించింది. పార్కులు, రోడ్లు, బస్సులు, మెట్రో స్టేషన్లు, సబ్‌వేలు వంటి బహిరంగ ప్రదేశాల్లో సరైన లైటింగ్, నిఘా, పెట్రోలింగ్ లేకపోవడం వంటి నివారించదగిన పరిపాలనా లోపాల వల్ల అవి ప్రమాదకర ప్రాంతాలుగా మారడాన్ని అనుమతించలేమని కోర్టు స్పష్టం చేసింది. నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ, బలహీన వర్గాల రక్షణ బాధ్యతలున్న వారిపై జవాబుదారీతనాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఈ విషయంలో అధికారుల నుంచి నిర్దిష్టమైన స్పందన అవసరమని పేర్కొంది. సుప్రీం దృష్టికి వచ్చిన ఘటనలు ఇవే.. ఢిల్లీలోని కల్కాజీ మందిర్ సమీపంలోని పార్కులో 17 ఏళ్ల బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటన సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. సెప్టెంబర్ 22న తన స్నేహితుడితో కలిసి పార్కుకు వెళ్లిన బాలికను, పోలీసులమని చెప్పి ముగ్గురు నిందితులు బెదిరించారు. వారి మొబైల్ ఫోన్లు లాక్కుని, బాలికను పార్కులోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఇద్దరు అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితుల్లో ఒకడైన ఆసిఫ్ తుపాకీతో బెదిరించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఎన్‌కౌంటర్ అనంతరం ఆసిఫ్‌ను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదే క్రమంలో గ్రేటర్ నోయిడా-ఢిల్లీ ప్రాంతంలో కదులుతున్న స్లీపర్ బస్సులో 16 ఏళ్ల బాలికపై జరిగిన లైంగిక దాడిని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురికి చెందిన బాలిక, ఆగస్టులో తన స్టాప్ మిస్ అవడంతో ఓ స్లీపర్ బస్సు ఎక్కింది. బస్సు డ్రైవర్, కండక్టర్ ఆమెపై అత్యాచారం చేసి, ఢిల్లీలోని కశ్మీరీ గేట్ వద్ద వదిలి వెళ్లిపోయారు. ఈ తీవ్రమైన ఘటనల నేపథ్యంలో, సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా జోక్యం చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై త్వరలో విచారణ జరగనుంది.

## కోల్‌కతా ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు




**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్, కోల్‌కతాలోని ఎయిర్‌పోర్టుకు గురువారం బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో భద్రతా విభాగానికి చెందిన అధికారులు తనిఖీలు చేపట్టారు. అధికారులు అందించిన సమాచారం ప్రకారం.. కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు గురువారం మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. ఎయిర్ పోర్టులో ఒక బాంబు పెట్టినట్లు ఆ మెయిల్ సారాంశం. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారుల నుంచి సమాచారం అందుకున్న భద్రతా దళాలు ఎయిర్‌పోర్టు పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. ఎయిర్‌పోర్టు లోపల, బయట తనిఖీలు చేపట్టారు. గతంలో కూడా ఈ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. తనిఖీల తర్వాత ఆ బెదిరింపులు ఉత్తుత్తివే అని తేలింది. గతంలో ఇలాంటి బెదిరింపులు ఉత్తుత్తివే అని తేలినప్పటికీ, ఇప్పుడు నిర్లక్ష్యం వహించకుండా అన్ని రకాలుగా తనిఖీ చేస్తున్నారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులు, లగేజ్‌ను కూడా తనిఖీ చేస్తున్నారు. మరోవైపు ఈ మెయిల్ ఎవరు పంపారు.. ఎక్కడి నుంచి వచ్చింది వంటి వివరాలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే, ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాల్ని అధికారులు ఇంకా వెల్లడించలేదు. గత ఫిబ్రవరి నుంచి కోల్‌కతా ఎయిర్‌పోర్టుకు పలు బెదిరింపులు వచ్చాయి. 10 ప్రైవేటు స్కూళ్లకు కూడా బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆయా స్కూళ్లకు చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అయితే, ఎక్కడా బాంబులు లేవని తేల్చారు.

## యువతి దుస్తులు ఊడదీసి బౌన్సర్ల దాడి.. గువాహటిలో దారుణం..!





**అస్సాం :** రాజధాని గుహవాటి లో దారుణం జరిగింది. ఓ యువతిపట్ల నైట్‌క్లబ్ బౌన్సర్లు దారుణంగా వ్యవహరించారు. ఆమె దుస్తులు ఊడదీసి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా లో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. గువాహటిలోని ఖానాపారా ప్రాంతంలో ఉన్న నైట్‌క్లబ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. యువతిపై దాడికి పాల్పడిన వారిలో మహిళా, పురుష బౌన్సర్‌లు ఉన్నారు. ఆమెను వివస్త్రను చేసి కింద పడేసి తీవ్రంగా కొట్టారు. ఇతరులు అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ ఆ బౌన్సర్లు దాడిని అనంతరం బాధితురాలిని క్లబ్ నాలుగో అంతస్తు నుంచి పార్కింగ్ ప్రాంతానికి తీసుకెళ్లిన దృశ్యాలు వీడియోలో ఉన్నాయి. అయితే ఈ ఘర్షణకు గల కారణాలు, బాధితురాలి వివరాలు తెలియరాలేదు. ప్రస్తుతం ఆ నైట్‌క్లబ్‌ను మూసి ఉంచినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. కాగా ఈ ఘటనపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

# జ్ఞానేశ్ కుమార్ భద్రత భారీగా పెంపు- CECని తొలగించాలంటూ సుప్రీంలో పిటిషన్



**న్యూఢిల్లీ:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఇండీ కూటమి ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జ్ఞానేశ్ కుమార్ భద్రతను 'ం' కేటగిరీని మరింత పటిష్టం చేసేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అదనపు రిజర్వ్ సిబ్బందిని మోహరించింది. దిల్లీలోని న్యూ మోతీ బాగ్ కాలనీలోని జ్ఞానేశ్ కుమార్ నివాసంతో పాటు కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం, ఆయన వ్యక్తిగత భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఈ అదనపు సిబ్బందిని మోహరించినట్లు అధికారులు వెల్లడించారు. అదనపు రిజర్వ్ సిబ్బంది సంఖ్యను పెంచాలన్న ఆదేశాల మేరకు అక్టోబర్ 7న ఈ అదనపు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అయితే, జ్ఞానేశ్? కుమార్‌కు ఇప్పటికే దేశంలోనే అత్యున్నత స్థాయి భద్రతలో రెండోదైన 'ం' స్థాయి భద్రతను కల్పిస్తున్నారు. దీనికంటే ఉన్నత స్థాయి భద్రత కేవలం ప్రధానమంత్రి, వారి కుటుంబ సభ్యులకు కల్పించే 'స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్' ) మాత్రమే ఉంటుంది. అయితే, తాజా నిర్ణయం ఆయన ప్రస్తుత భద్రతా స్థాయిని పెంచడం కాదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుత 'ం' భద్రతలో ఎలాంటి మార్పు లేదని, కేవలం ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బగత్త చర్యగా రిజర్వ్ విభాగం నుంచి అదనపు సిబ్బందిని మోహరించామని పేర్కొన్నారు. "ప్రస్తుత భద్రతా పరిస్థితులు, ముప్పు అంచనాల ఆధారంగా రిజర్వ్‌లో ఉన్న అదనపు సిబ్బందిని వినియోగించుకోవడం మాత్రమే దీని ఉద్దేశం. ముప్పు స్థాయిని బట్టి అవసరమైనప్పుడు రిజర్వ్ సిబ్బందిని మోహరిస్తాం." అని వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీంతో పాటు 2023 నియామక చట్టంపైనా పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించడాన్ని ప్రశ్నించారు.

# సంపాదకీయం

## పశ్చిమాసియాకు మరో అగ్నిపరీక్ష



ఇప్పటికే అనేక సంక్షోభాలతో అట్టుడుకుతున్న పశ్చిమాసియాకు మరో ప్రమాద ఘంటిక మోగుతోంది. అటు యెమెన్ పైనా, ఇటు సౌదీ అరేబియాపైనా హూతీలు దాడులను తీవ్రతరం చేయడంతో పశ్చిమాసియా పరిస్థితి పెనంమీదనుంచి పొయ్యిలోకి పడినట్లయింది. హూతీలను అణచివేయడానికి సౌదీ అరేబియా సైనిక చర్యలను ముమ్మరం చేస్తున్న వేళ.. ఆ దేశానికి అండగా నిలిచేందుకు పాకిస్థాన్, తుర్కియే సిద్ధమవుతున్నాయి. ఆగస్టులో కుదిరిన మక్కా సంయుక్త రక్షణ ఒప్పందం కింద మూడు దేశాలూ సామూహిక రక్షణ చర్యలను అమలు చేయాలని నిర్ణయించడం ఈ పరిణామంలో కీలక మలుపు. మక్కా ఒప్పందం ఉద్దేశం ఒక సభ్యదేశంపై దాడిని మిగిలిన సభ్యదేశాలపై దాడిగా పరిగణించి సమష్టిగా స్పందించడం. హూతీల తాజా దాడుల నేపథ్యంలో రియాద్‌లో అత్యవసరంగా సమావేశమైన మూడు దేశాల రక్షణ, విదేశాంగ ఉన్నతాధికారులు ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావాలని నిర్ణయించారు. అవసరమైన సైనిక సామర్థ్యాలను త్వరగా సౌదీకి తరలించేందుకు కూడా అంగీకారం కుదిరింది.అయితే బలగాల సంఖ్య, వాటి కచ్చితమైన పాత్ర బహిర్గతం కాలేదు. పాకిస్థాన్ ఇప్పటికే సౌదీ రక్షణలో తన బలగాలను వినియోగిస్తుండగా, తుర్కియే విషయంలో పార్లమెంటరీ అనుమతులు వంటి అంశాలు ఇంకా కీలకంగా ఉన్నాయి. ఇప్పటివరకు సౌదీ -హూతీల ఘర్షణ ప్రధానంగా యెమెన్ అంతర్గత యుద్ధానికి పొడిగింపుగానే కనిపించింది. కానీ బాబ్ అల్-మందబ్ జలసంధిపై హూతీల పట్టు పెరగడం, ఎర్ర సముద్ర నౌకాయానానికి ముప్పు ఏర్పడటం, సౌదీ చమురు మౌలిక వసతులపై దాడుల భయం పెరగడంతో ఇది అంతర్జాతీయ భద్రతా సమస్యగా మారింది. ప్రపంచ వాణిజ్యానికి, చమురు రవాణాకు అత్యంత కీలకమైన ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారితే దాని ప్రభావం పశ్చిమాసియాను దాటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. సౌదీ అరేబియా ఇప్పటికే హూతీలపై భారీ ప్రతిదాడికి సన్నాహాలు చేస్తోంది.యెమెన్‌లోని ప్రభుత్వ అనుకూల బలగాలను ముందుండేలా చేసి, తమ వైమానిక దళాల మద్దతుతో భూతల దాడులు సాగించాలన్నది రియాద్ వ్యూహంగా కనిపిస్తున్నది. పాకిస్థాన్, తుర్కియే కూడా ఈ ప్రయత్నానికి రక్షణ, నిఘా, సాంకేతిక సహకారం అందించే దిశగా కదులుతున్నాయి. అయితే ఇవి ప్రత్యక్ష యుద్ధంలో ఎంతవరకు పాల్గొంటాయన్నదే అసలు ప్రశ్న. హూతీలకు ఇరాన్ మద్దతు ఉందన్న సంగతి బహిరంగ రహస్యమే. ఇప్పటికే ఇరాన్- అమెరికా సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న సమయంలో యెమెన్ మరో యుద్ధరంగంగా మారితే పశ్చిమాసియాలో పరిస్థితి బహుముఖ ఘర్షణకు దారితీయవచ్చు. సౌదీ లక్ష్యం హూతీల సామర్థ్యాన్ని పరిమితం చేయడమే అయినప్పటికీ, హూతీలు అందుకు ప్రతిగా సౌదీ చమురు క్షేత్రాలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, నౌకాయాన మార్గాలను లక్ష్యంగా చేసుకునే ప్రమాదం ఉంది.ఈ సంక్షోభంలో అమెరికా వైఖరి అత్యంత ఆసక్తికరమైన అంశం. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటివరకు సౌదీకి నిఘా, లక్ష్య నిర్ధారణ సమాచారం వంటి సహాయం అందిస్తున్నప్పటికీ, హూతీలపై నేరుగా వైమానిక దాడులకు దిగేందుకు వెనుకాడుతున్నది. సౌదీ కోరిన ప్రత్యక్ష సైనిక సహాయాన్ని ప్రస్తుతానికి తిరస్కరించినట్లు అమెరికా వర్గాలు తెలిపాయి. మరో యుద్ధంలో చిక్కుకోవడానికి అమెరికా ఎంతమాత్రం సిద్ధంగా లేదన్న విషయాన్ని ఈ పరిణామం చెప్పకనే చెబుతోంది. ఒకవైపు సౌదీ భద్రత, మరోవైపు ఇరాన్‌తో ఉద్రిక్తత, ఇంకోవైపు ఎర్ర సముద్రంలో నౌకాయాన భద్రత.. ఈ మూడింటి మధ్య వాషింగ్టన్ సమతూకం పాటించాల్సి ఉంటుంది. అయితే హూతీల దాడులు అంతర్జాతీయ వాణిజ్యానికి లేదా అమెరికా మిత్రదేశాల కీలక మౌలిక వసతులకు తీవ్రమైన ముప్పుగా మారితే అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగే అవకాశాన్ని పూర్తిగా తోసిపుచ్చలేం.మక్కా ఒప్పందం పత్రాలకే పరిమితమైన రక్షణ వ్యవస్థ కాదని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అయినా అది పూర్తిస్థాయి సైనిక కూటమిగా మారుతుందా అన్నది మూడు దేశాల రాజకీయ సంకల్పం, ముఖ్యంగా తుర్కియే పార్లమెంటు నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఇప్పటి అవసరం యుద్ధాన్ని విస్తరించడం కాదు.. దాన్ని అదుపులోకి తేవడం. హూతీల దాడులు, సౌదీ ప్రతిదాడులు, ఇరాన్ పాత్ర, మక్కా కూటమి సైనికీకరణ.. అన్నీ కలిసి ఒక ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తే దాని మూల్యం పశ్చిమాసియాతో ఆగదు. చమురు ధరల నుంచి నౌకాయానం వరకు, ప్రపంచ వాణిజ్యం నుంచి భద్రత వరకు దాని ప్రకంపనలు అన్ని దేశాలకూ తాకుతాయి. అందువల్ల మక్కా ఒప్పందం సామూహిక యుద్ధానికి వేదికగా కాకుండా.. దౌత్యపరమైన పరిష్కారానికి దారి చూపే సాధనంగా మారాల్సిన అవసరం ఉంది.

## రాష్ట్రంలో మండిపోతున్న ఎండలు..



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్‌లో 37 డిగ్రీలు, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లో 36.2 డిగ్రీలు, హైదరాబాద్ 35 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభమైంది. ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణ నుంచి రుతుపవనాలు వెళ్లిపోతుండగా.. రేపటికల్లా రాష్ట్రం నుంచి పూర్తిస్థాయిలో నిష్క్రమిస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# (సి)'ఇసి'కిది పరీక్షా కాలమే!



ప్రతిష్ఠాత్మక భారత ఎన్నికల సంఘం (ఇసి) విశ్వసనీయత ఇప్పుడు పరీక్షకు నిలుస్తోంది. ఉన్నత రాజ్యాంగ సంస్థ పనితీరుపై మున్నెన్నడు లేనంతగా సందేహాల నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రజాస్వామ్యానికి ఊపిరి వంటి ఎన్నికల వ్యవస్థలో ఓటరే కీలకం. అసాధారణ సంఖ్యలో ఓటర్ల తొలగింపునకు కారణమవుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ఏడాది కాలంగా వివాదాస్పదమవుతుంటే, అందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ కారణమని, కేంద్ర ప్రభుత్వం చెప్పుచేతుల్లో ఉండి ఇసిని ఆయన ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట వ్యతిరేకంగా నడుపుతున్నారనేది ముఖ్య అభియోగం. ఆయన దిగిపోవాలని అంతటా ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ విషయంలో దేశంలోని పాలక ప్రతిపక్ష పార్టీలు రెండు భిన్నమైన వైఖరులు తీసుకున్న వేళ, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇసికి, కేంద్ర ప్రభుత్వానికి తాజాగా నోటీసులిచ్చింది. ఇసి విశ్వసనీయత నిలుస్తుందా? తప్పు తేలితే సిఇసి బాధ్యతల నుంచి తప్పుకుంటారా? సుప్రీం తప్పిస్తుందా? తదుపరి ఏం జరుగనుంది? ఇవన్నీ సమాధానం రావాల్సిన ప్రశ్నలే!చిన్న చిన్న నిర్వహణ లోపాలు తప్పిస్తే దశాబ్దాలుగా భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) దేశ ప్రజల విశ్వసనీయత చూరగొన్న సంస్థే! ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థది గొప్ప పేరే! 'ప్రభుత్వాలు వస్తుంటాయ్ పోతుంటాయ్, పార్టీలు పడుతుంటాయ్ లేస్తుంటాయ్.. కానీ, భారత ఎన్నికల సంఘం మాత్రం ఆయా పరిణామాలతో, ఎన్నికల ఫలితాలతో నిమిత్తం లేకుండా నిష్కామ కర్మ ఆచరించే ఒక స్వేచ్ఛగల, స్వతంత్ర -సాధికార రాజ్యాంగ సంస్థ' అని పేరుండేది. దాదాపు వంద కోట్ల ఓటర్లను రిజిష్టరు చేసుకొని, వారు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల ప్రక్రియ నిర్వహించే సామర్థ్యం ఇసికి ఎలా అబ్బింది? సొంతంగా దేశవ్యాప్త అధికార, నిర్వహణ యంత్రాంగం లేకుండానే, వేర్వేరు (పార్టీల) ప్రభుత్వాల కింద పనిచేసే ఉద్యోగ వ్యవస్థ సహకారంతోనే ఇసి ఎన్నికల ప్రక్రియను సమర్థంగా నిర్వహిస్తోంది. ఇందుకు రాజ్యాంగం (అధికరణం 324) ఇసికి కల్పించిన విస్తృత అధికారాల పాత్ర అసాధారణమైంది. తొంబయ్యో దశకంలో టి.ఎన్. శేషన్ అనే ఓ అధికారి చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా నియమితులైన తర్వాతే ఇసి గొప్పతనం సామాన్యులకు కూడా తెలిసి వచ్చింది.ప్రలోభాలకు తావు లేకుండా ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి ఉన్న అవకాశాలు, అధికారాలను ఆయన గరిష్టంగా వినియోగించుకొని ఒక కొత్త వాతావరణాన్ని సృష్టించారు. ప్రలోభాలు, ప్రచార సరళి, ఎన్నికల్లో డబ్బు-మద్యం వినియోగం, నేర చరితుల కట్టడి... ఇలా పలు విషయాల్లో తొలి విడత ఎన్నికల సంస్కరణల అమలు భేషుగ్గా జరిగింది. కానీ, ఇంకొన్ని మార్పులకు మలి విడత సంస్కరణల అవసరం కొట్టొచ్చినట్టు కనిపించింది. అటువంటి తరుణంలో, 2023లో జరిగిన ఎన్నికల చట్టసవరణ, జ్ఞానేశ్ కుమార్ నియామకం, 'సర్' ప్రక్రియ వివాదాస్పదం కావడం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లో 'ఓట్ చోరీ' జరుగుతోందనే అభియోగాలు, అందుకు తగ్గట్టుగానే దేశంలో దాదాపు 13కోట్ల మంది ఓటర్ల పేర్ల తొలగింపు... వంటివి తెరపైకి వచ్చాయి. 'ఇసిలో ఏకాభిప్రాయమే కాదు, మెజారిటీ అభిప్రాయం కూడా చెల్లుబాటు కావడం లేదు. సిఇసి ఏకపక్షంగా నిర్ణయాల్ని దేశంపై రుద్దుతున్నారు' అని వచ్చిన ఓ మీడియా పరిశోధనా కథనం సంచలనం సృష్టించింది. దరిమిలా ఉత్పన్నమైన పరిస్థితులే సిఇసి జ్ఞానేశ్‌కుమార్ దిగిపోవాలనే డిమాండ్ కు కారణం.ఫారమ్-6 మార్చిందెవరు? 'శివ ధనుస్సు విరిచిందెవరు?' అని పాఠశాల తనిఖీ అధికారి అడిగితే, పిల్లలు, టీచర్లు, చివరకు హెడ్‌మాస్టర్ సైతం 'నేను కాదంటే, నేను కాదన్నా'రనే జోక్ గుర్తుండే ఉంటుంది. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో ఫారమ్- 6 (ఎన్నికల చట్టం రూల్స్ 1960) కీలకమైన మౌలిక దరఖాస్తు పత్రం. యుక్త వయసు వచ్చిన దేశపౌరులెవరైనా, తమను తాము తేలికగా ఓటరు కింద నమోదు చేసుకునేందుకు వీలు కల్పించే పత్రమిది. దీనిలో మార్పులు తెచ్చి, డిక్లరేషన్‌ను జతపరచి ప్రక్రియను సంక్లిష్టం చేశారని, ఓటరు తొలగింపునకు ఇదొక కారణమవుతోందనే ఆరోపణలున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్‌లో లక్షలాది అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపునకు కారణమైన అంశాల్లో ఇదొకటనే విమర్శ ఉంది. ఈ ఫారమ్-6 మార్పులు ఇసిలో ఏకాభిప్రాయం ప్రకారం జరుగలేదని, ఇద్దరు కమిషనర్లు వ్యతిరేకించినప్పటికీ సిఇసి ఏకపక్షంగా నిర్ణయించారనేది అభియోగం. దీని ఆసరాగా, సిఇసి ద్వారా ఇసిని గుప్పిట్లో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున 'ఓటు చోరీ'కి పాల్పడిందన్నది విపక్షాల విమర్శ.రాజ్యాంగ నిర్మాతల స్ఫూర్తి ప్రకారం అలక్ష్యం వల్లో, నిర్లక్ష్యంతోనో ఒక అర్హునికి ఓటరు జాబితాలో చోటు దక్కకపోతేనే అది అప్రజాస్వామికం. అటువంటిది, తమకు ఓటేయరనే తలంపుతో, లక్ష్యం చేసుకొని కోట్ల కొలది పేర్లు గల్లంతు చేయడం దుర్మార్గమైన చర్య! 'మేం ఫారమ్ -6ని మార్చలేదు, కాకపోతే దానికి స్వీయ వాంగ్మూలం (సెల్ఫ్ డిక్లరేషన్)ని జతపరిచాము, అదీ 'సర్' ప్రక్రియ అమల్లో ఉన్న చోట మాత్రమే, అది కూడా ఇసి ఏకాభిప్రాయమేన'ని కమిషన్ తాజా ప్రకటన జారీ చేసింది. పైగా, ఫారమ్ -6కి డిక్లరేషన్ జత చేసిన మార్పును సుప్రీం కోర్టు లోగడే ఆమోదించిందనీ అందులో పేర్కొన్నారు. ఈ ప్రకటనకు ముందు, ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిఐఎల్) విచారిస్తూ సుప్రీం కోర్టు, ఫారమ్- 6 లో మార్పులపై ఇసికి, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. 'ఫారమ్ -6 మార్పులకు మాకు ఏ సంబంధమూలేద'ని కూడా సుప్రీం స్పష్టత ఇచ్చింది. ఇప్పుడు బంతి ఇసి కోర్టులో ఉంది. పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ 'ఓట్ బచావో, దేశ్ బచావో' ఆందోళన చేపట్టింది. నవంబరు 1న జరిగే దేశవ్యాప్త ఆందోళనలో భాగం కమ్మని మిగతా పక్షాలకు పిలుపునిచ్చింది. సిఇసి ప్రజల విశ్వాసం కోల్పోయారని, వెంటనే తప్పుకోవాలనే దేశంలోని పలువురు మేధావులు, పౌర సంఘాల డిమాండ్‌తో ఉద్యమం బలోపేతమవుతోంది. ఊతమిస్తున్న గణాంకాలు ఓటర్ల పేర్ల తొలగింపులో ఇసి నిర్వాకం రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా ఉందన్న విపక్షాల ఆరోపణలను కొన్ని గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి. ఓటరు జాబితా సవరణ ఏదైనా.. జాబితాకు ఒక పేరు జత చేయడం/ తొలగించడంలో నిర్ణయాధికారం, ఎక్కడికక్కడగా ఉండే 'ఓటర్ల నమోదు అధికారి' (ఇఆర్‌ఒ) కి ఉండేది. కానీ, ఇసిసి జ్ఞానేశ్ కుమార్ నిర్వాకంలో అది కేంద్రీకృతమై ఇసి పరిధిలోకి వచ్చింది. ఇఆర్‌ఒలకు కనీస సమాచారం లేకుండానే, ఆ పరిధిలో మూకుమ్మడి పేర్ల తొలగింపులు వారి (ఎలక్ట్రానిక్) సంతకాలతో జరిగిపోవడం వారినే విస్మయ పరచిన సందర్భాలూ ఉన్నాయి. ఇదంతా ఢిల్లీలో కూర్చున్న ఇసి కనుసన్నల్లో, 'ఇసిఐ-నెట్' (యాప్) ద్వారా జరిగేది. ఏకపక్ష నిర్ణయం దేశ ప్రజలపై రుద్దడం తప్ప ఈ విషయంలోనూ 'ఏకాభిప్రాయం' లేదన్నది అభియోగం. కేంద్ర ప్రభుత్వ ఇష్టాయిష్టాలతో జరిగిందన్నది విపక్షాల ఆరోపణ. పశ్చిమబెంగాల్ ఉదాహరణ తీసుకుంటే ఈ దాష్టీకం దుష్పరిణామాలు తేటతెల్లమవుతాయి. సరిగ్గా ఎన్నికల ముందు 90లక్షల ఓటర్ల పేర్లు తొలగించగా, సరిదిద్దిన తర్వాత 60లక్షలపై చిలుకు ఓటర్ల పేర్లు తొలగిపోయాయి. పోలింగ్‌కు ముందు సుప్రీం కోర్టును సంప్రదించినా వారికి న్యాయం జరుగలేదు. 38.31 లక్షల మంది ట్రిబ్యునల్‌కు వెళ్లారు. అందులో 1.26 లక్షల (3%) కేసుల్ని ఇప్పటికి పరిష్కరించగా, అందులో 93 శాతం మంది అర్హులైన ఓటర్లేనని, వారు ఇటీవలి ఎన్నికల్లో తమ హక్కును నిర్దాక్షిణ్యంగా కోల్పోయారని స్పష్టమైంది. ఇదే వేగంతో ట్రిబ్యునళ్ల విచారణ సాగితే మొత్తం కేసుల పరిష్కారానికి 21 సంవత్సరాల కాలం పడుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. అంటే, ఈ క్రమంలో మంగళవారం ఉప ఎన్నికలు జరిగిన రేజినగర్, నందిగ్రామ్ లో సుమారు 19000 మంది ఓటర్లు (ఫిర్యాదీలు) మరోమారు తమ ఓటు హక్కును కోల్పోనున్నారు. ఇదెక్కడి న్యాయం? అన్నది సగటు ఓటరు ప్రశ్న. ఒత్తిడి ఎటు దారి తీసేనో? కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఓ చిత్రమైన మాట చెప్పారు. జ్ఞానేశ్‌కుమార్‌ను తప్పించడం, చట్ట వ్యతిరేకంగా సాగుతున్న 'సర్' ప్రక్రియను నిలిపివేయడం, ఇకపై ఎన్నికల్ని బ్యాలెట్ పత్రాలతో మాత్రమే నిర్వహించడం.. ఈ మూడంశాల్లో తాము రాజీలేని పోరు సాగిస్తామన్నారు. ఓటర్ల జాబితా నుంచి చనిపోయినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, రెండు- అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటున్న వారి పేర్ల తొలగింపు తప్పనిసరిగా జరగాల్సిన (సర్) ప్రక్రియ. ఓటింగ్ యంత్రా (ఇవిఎం)ల ట్యాంపరింగ్‌కు తావు లేని విధాలు, పద్ధతులు వెతకాలి తప్ప, ఇంత జరిగాక ఇప్పుడు వెనక్కి వెళ్లి బ్యాలెట్ పత్రాలతో ఓటింగ్ అని పట్టుబడితే ప్రజలెలా స్వీకరిస్తారు అన్నది కూడా ప్రధాన ప్రతిపక్షం ఆలోచించాలి. ఒకవైపు రాజకీయ ఒత్తిడి ఇలా ఉంటే, రేపు ఇసి, కేంద్రం ఇచ్చే సమాధానాన్ని బట్టి తీర్పు ఉంటుందన్న సుప్రీం కోర్టు ఏం నిర్ణయిస్తుంది? అన్నదానిపైనే ఎన్నికల సంఘం విశ్వసనీయత ఆధారపడి ఉంది.

# హక్కుల హననంపై బిగించిన పిడికిలి



అసాధారణ మేధస్సు, నిరంతర అధ్యయనం, విస్తృత విషయ పరిజ్ఞానం, వాగ్ధాటి రచనా కౌశలం, ఆత్మీయత, ఆచరణశీలత, నిబద్ధత, నిమగ్నత, కార్యదీక్ష, అంకితభావం, మానవీయతా సుగుణం మొదలైన లక్షణాలన్నింటినీ తనలో మూర్తీభవింపజేసుకున్న అపురూప మేధావి బాలగోపాల్. కశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా తలెత్తిన హక్కుల ఉల్లంఘనలపై ఆయన అవిశ్రాంతంగా ఉద్యమించారు. ప్రత్యేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన హక్కుల ఉద్యమాలకు దశ-దిశను నిర్దేశించారు. బాలగోపాల్ మధ్య తరగతి బ్రాహ్మణ పండిత కుటుంబంలో 1952, జూన్ 10 నాడు నాగమణి, పార్థనాథశర్మ దంపతులకు జన్మించారు. బాలగోపాల్ వరంగల్ లోని రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎంఎస్సి అప్లైడ్ మాథ్స్‌ని అభ్యసించి అక్కడే డాక్టరేట్ చేస్తున్న క్రమంలో అక్కడ జరుగుతున్న రాడికల్ విద్యార్థి సంఘం కార్యక్రమాలను, ప్రజా పోరాటాలను సునిశితంగా పరిశీలించి రాజకీయ, తాత్విక సంఘర్షణలకు లోను అయ్యారు. 'తాను ప్రజల కోసం ఒక క్రియాశీల కార్యకర్తగా పనిచేయాలి' అని బాలగోపాల్ బలంగా నిర్ణయించుకొని 1981లో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘంలో చేరి 1983 నాటికి పౌరహక్కుల సంఘం కార్యదర్శిగా ఎన్నికయ్యారు.పౌర హక్కుల ఉద్యమం స్వతంత్రంగా తన చుట్టూ ఉన్న అన్ని ఉద్యమాలలో నైతిక విలువల సార్వజనీనతను ముందుకు తీసుకుపోతూ వాటి వ్యవస్థీకరణ కోసం ప్రయత్నాలు, ప్రయోగాలు చేయాలి అని బాలగోపాల్ ప్రతిపాదించారు. 'సామాజిక మార్పులో నక్సలైట్ ఉద్యమాలతో పాటుగా ఇతర ఉద్యమాలు కూడా భాగం అయినప్పుడు పౌర హక్కుల సంఘం కేవలం నక్సలైట్ ఉద్యమాలతో మాత్రమే సరిపుచ్చుకోకుండా ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న అన్ని రకాల ఉద్యమాల గురించి కూడా పట్టించుకోవాలి' అనే దానికి బాలగోపాల్ సైద్ధాంతిక రూపా న్ని తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఆ ప్రయత్నంలో భాగంగా 'పౌర హక్కుల సంఘంలో ఆ అంతర్గత ఆలోచనని మౌలికంగా మార్చలేం' అనే ఆలోచనతో ఆయన పౌర హక్కుల సంఘం నుండి నిష్క్రమించారు. పీడిత వర్గ ప్రజల సాధారణ పౌర హక్కులతో పాటు సామాజిక, ప్రజాస్వామిక హక్కులను కూడా బాలగోపాల్ గుర్తించి అందుకు అనుగుణంగా 1998, అక్టోబర్ 11 నాడు 'మానవ హక్కుల వేదిక' (హెచ్‌ఆర్‌ఎఫ్)ను స్థాపించారు.ఎస్. జీవన్ కుమార్, ఎ.సునీత, మధుసూదన్ రాజ్ తదితరులను కన్వీనర్ లుగా ప్రకటించారు. ఒక రకంగా అస్తిత్వ ఉద్యమాలు అందించిన హక్కుల అవగాహనను విస్తృతపరిచే దిశలో మానవ హక్కుల వేదిక ఏర్పడడం గమనార్హం. రాజ్యంతోపాటు రాజ్యేతర శక్తులు సృష్టించే హక్కుల ఉల్లంఘనలపై కూడా హక్కుల ఉద్యమం దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరాన్ని మానవ హక్కుల వేదిక గుర్తించింది. మానవ హక్కుల ఆచరణలో 'హిందూత్వ హింస'ను ప్రతిఘటించడాన్ని ఒక ప్రధాన అంశంగా బాలగోపాల్ ప్రతిపాదించి మానవ హక్కుల అజెండాగా విస్తరించారు. మానవ హక్కుల వేదికలో భాగంగా బాలగోపాల్ విశాఖపట్నం అభివృద్ధి ప్రాజెక్ట్ కింద స్థానభ్రంశం అయ్యే గిరిజనుల హక్కుల కోసం, భూమి కోసం ఉద్యమించారు. అలాగే ఖమ్మం, తూర్పు గోదావరి జిల్లాలో నిర్వాసితుల కోసం ఆయన కోర్టు ద్వారా పిటిషన్లు వేసి ఉద్యమించారు. 1/70 గిరిజన భూమి రక్షణ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరుల నివాసాలకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేయడాన్ని బాలగోపాల్ తీవ్రంగా వ్యతిరేకించి ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టులో వేసి ఆ ప్రక్రియను అడ్డుకున్నాడు.రంపచోడవరం ఏజెన్సీలో 1400 ఎకరాల భూమికి సంబంధించిన గిరిజనేతరుల క్రయవిక్రయాలను కోర్టు ద్వారా ఆయన నిలువరించగలిగారు. గిరిజనేతరులకు అనుకూలంగా ఇస్తున్న భూమి రక్షణ ఉత్తర్వులు జారీ చేసే మండల రెవెన్యూ అధికారి అధికారాన్ని పోలవరం మండలం ఇటుకల కోట భూమి వివాద కేసులో ఆయన హైకోర్టులో సవాలు చేసి నిలువరింపజేశారు. అలాగే ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఓపెన్ కాస్ట్‌లకు వ్యతిరేకంగా బాలగోపాల్ ఉద్యమించారు. నెల్లూరు జిల్లా తడ వద ?దస్థాపించిన తొలి సెజ్ కర్మాగారం అపాచీ కారణంగా బాధితులకు అండగా ఆయన ఉద్యమించారు. అలాగే విశాఖపట్నం జిల్లా సోంపేటలో థర్మల్ పవర్ ప్లాంట్ కి వ్యతిరేకంగా ఆయన ఉద్యమించారు.

## తంగేడు పూలతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసే తెలంగాణ పూల పండుగ- 2026లో బతుకమ్మ వేడుకలు ఎప్పుడెప్పుడు?



తటటలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే అపురూపమైన పూల పండుగ బతుకమ్మ! పెత్తర అమావాస్య రోజు నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు జరుగుతాయి. వర్షఋతువులో వచ్చే ఆశ్వయుజ మాసంలో చెట్లు, చేమలు, తీరొక్క పూలు వికసించి, చెరువులు నీటితో కళకళలాడే సమయంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. పూలను, ప్రకృతిని కన్నతల్లిలా భావించి ఆరాధించే గొప్ప సంప్రదాయం ఇది! భూమి, నీరు, మనుషుల మధ్య ఉన్న అవినాభావ సంబంధానికి బతుకమ్మ వేడుక ప్రతీకగా నిలుస్తుంది. మహిళల పండుగ

బతుకమ్మ పండుగ పూర్తిగా మహిళలకు సంబంధించినది. ఈ పండుగ సందర్భంగా ఆడపడుచులంతా పుట్టింటికి చేరి, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈ వేడుకను జరుపుకుంటారు.

### తొమ్మిది రోజుల సంబురం

పెత్తర అమావాస్య అంటే మహాలయ అమావాస్య రోజు ప్రారంభమయ్యే బతుకమ్మ వేడుకలు దుర్గాష్టమి నాడు జరిగే సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ ఏడాది బతుకమ్మ వేడుకల్లో ఏ రోజు ఏ వేడుక జరగనుందో చూద్దాం. అక్టోబర్ 10 శనివారం మహాలయ అమావాస్య- ఎంగిలిపూల బతుకమ ఈ రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మగా పూజిస్తారు. బతుకమ్మ సంబరాలు ఈ రోజుతో ప్రారంభమవుతాయి. ఈ రోజు నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేసి బతుకమ్మకు నివేదిస్తారు. అక్టోబర్ 11 ఆదివారం- అటుకుల బతుకమ్మఈ రోజు బతుకమ్మను అటుకుల బతుకమ్మగా ఆరాదిస్తారు. ఈ రోజు అమ్మవారికి సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు. అక్టోబర్ 12 సోమవారం- ముద్దపప్పు బతుకమ్మఈ రోజు బతుకమ్మను ముద్దపప్పు బతుకమ్మగా ఆరాధిస్తారు. ఈ రోజు అమ్మవారికి ముద్ద పప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. అక్టోబర్ 13 మంగళవారం- నానే బియ్యం బతుకమబతుకమ్మ వేడుకల్లో నాలుగో రోజు బతుకమ్మను నానే బియ్యం బతుకమ్మగా పూజిస్తారు. ఈ రోజు అమ్మవారికి నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు.

అక్టోబర్ 14 బుధవారం- అట్ల బతుకమ్మ
బతుకమ్మ వేడుకల్లో ఐదో రోజు బతుకమ్మను అట్ల బతుకమ్మగా పూజిస్తారు. ఈ రోజు అమ్మవారికి అట్లు లేదా దోశలు నైవేద్యంగా సమర్పిస్తారు.

అక్టోబర్ 15 గురువారం- అలిగిన బతుకమ్మ
బతుకమ్మ వేడుకల్లో ఆరో రోజు బతుకమ్మను అలిగిన బతుకమ్మగా పూజిస్తారు. ఈ రోజున అమ్మవారు అలిగి ఉంటారని, అందుకే ఏమి తినరని నమ్మకం. అందుకే ఈ రోజు అమ్మవారికి ఎలాంటి నైవేద్యం పెట్టరు.

అక్టోబర్ 16 శుక్రవారం- వేపకాయల బతుకమ్మబతుకమ్మ వేడుకల్లో ఏడో రోజు బతుకమ్మను వేపకాయల బతుకమ్మగా పూజిస్తారు. ఈ రోజు వేయించిన బియ్యం పిండితో వేప పండ్లు ఆకారంలో తయారు చేసి వాటినే అమ్మవారికి నైవేద్యంగా పెడతారు. అక్టోబర్ 17 శనివారం- వెన్న ముద్దల బతుకమ్మబతుకమ్మ వేడుకల్లో ఎనిమిదో రోజు బతుకమ్మను వెన్న ముద్దల బతుకమ్మగా పూజిస్తారు. ఈ రోజు అమ్మవారికి నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేసి నివేదిస్తారు.

అక్టోబర్ 18 ఆదివారం- సద్దుల బతుకమ్మ లేదా పెద్ద బతుకమ్మబతుకమ్మ వేడుకల్లో తొమ్మిదో రోజు దుర్గాష్టమి మహా పర్వదినం రోజున బతుకమ్మను సద్దుల బతుకమ్మగా పూజిస్తారు. ఈ రోజు బతుకమ్మకు పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం. ఇలా అయిదు రకాల నైవేద్యాలను నివేదిస్తారు. ఈ రోజుతో తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు ఘనంగా ముగుస్తాయి.

### పూలతో బతుకమ్మ

తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన ఈ పూల పండుగను ప్రకృతిని, గౌరీ దేవిని పూజిస్తూ మహిళలు జరుపుకుంటారు. బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన సద్దుల బతుకమ్మ పండుగ రోజు మగవారంతా పచ్చిక బయళ్ల లోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత కుటుంబ సభ్యులంతా కలిసి ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు.

### బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో!

చీకటి పడే సమయంలో స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పెద్ద చెరువు వైభవంగా ఊరేగింపుగా బయలుదేరుతారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలను మనం కూడా ఆనందంగా జరుపుకుందాం. మన సంస్కృతి సంప్రదాయాలను దేశవిదేశాలలో చాటుదాం! ఓంశ్రీ మంగళ గౌరీ దేవ్యై నమః
ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## కులదేవత, ఇష్టదేవత మధ్య తేడాలేంటి?



హిందూ మతంలో ఎంతోంది దేవుళ్లు, దేవతల ప్రస్తావన ఉంది. అందులో కులదేవత, ఇష్టదేవత అంటే ఎవరు? గ్రామ దేవత, క్షేత్రపాలకుడి మధ్య తేడాలేంటి? కుటుంబాలు, కొన్ని సమూహాలు ఒక దేవుడిని పూజిస్తే, గ్రామం మొత్తం మరో దేవతను, ఇంకా ఆలయాల్లో అనేక దైవాలను పూజిస్తుంటారు. ఈ దైవాలందరూ ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా, సంప్రదాయ పరంగా పూజలు అందుకుంటుంటారు. కులదేవత (లేదా కులదేవి)ఒక వంశం లేదా కులానికి అధిష్టాన దైవం. హిందూ సంస్కృతిలో, ప్రతి కుటుంబంలోనూ కులదేవతకు అత్యంత గౌరవనీయమైన స్థానం ఉంటుంది. 'కులదేవత' అనే పదం 'కులం' (వంశం), 'దేవత' (దైవం) అనే పదాల కలయికతో ఏర్పడింది. ఈ దైవిక రక్షకుడు వంశ పారంపర్యానికి రక్షకుడిగా ఉంటాడు. కులదేవతను ఆరాధించడం అంటే పూర్వీకులను గౌరవించడం, కుటుంబంపై ఉన్న దైవిక రక్షణను గౌరవించడం అని అర్థం. ప్రతి గోత్రం లేదా వంశానికి ఒక ప్రత్యేక దైవం ఉంటారు. వీరు హనుమంతుడు, భైరవుడు లేదా దుర్గాదేవి రూపాలు కావచ్చు. వివాహాలు లేదా ముఖ్యమైన జీవిత ఘట్టాలకు ముందు జరిపే పూజలు, కార్యక్రమాలు, వంశాభివృద్ధి కోసం ఈ దైవం ఆశీస్సులు కోరడంతోనే ప్రారంభమవుతాయి. వివాహాలు, నామకరణం, గృహప్రవేశం వంటి ముఖ్యమైన కార్యక్రమాలకు ముందు కులదేవతలను పూజించాలి. కార్యక్రమాన్ని దైవిక ఆశీస్సులతో ప్రారంభించాలి. పండుగల్లాంటి ప్రత్యేక రోజుల్లో దీపం వెలిగించాలి. వినాయక విగ్రహం పెట్టాలనుకుంటున్నారా? – 'ఇలాంటిదైతే' ధనలాభం ఉంటుందంటున్న జ్యోతిషులు! ఇష్టదేవత – వ్యక్తిగత అనుబంధంఇష్టదేవత అంటే వ్యక్తిగత దైవం అని అర్థం. దైవంతో ఆత్మకు ఉండే ప్రత్యేక అనుబంధం. కృష్ణుడు, దుర్గ, గణేశుడు లేదా శివుడు వంటి దైవ రూపాలతో ఆకర్షణ లేదా అనుబంధం పెంచుకోవడమే ఇష్టదేవతగా చెప్పుకోవచ్చు. ఒక వ్యక్తి ఎవరితోనైతే గాఢమైన ఆధ్యాత్మిక సంభాషణను ఏర్పరచుకుంటారో ఆ దైవం. వ్యక్తి చైతన్యం విస్తరించే కొద్దీ ఇష్టదేవత మారవచ్చు, కాబట్టి ఈ అనుబంధం చాలా వ్యక్తిగతమైనది, ఆత్మ ఉద్ధరణకు దోహదపడేది. ఇష్ట దేవతలందరికీ నిర్దిష్టమైన మంత్రాలు ఉంటాయి. వాటిని జపించడం ద్వారా బంధం మరింత బలపడుతుంది. మీరు మీ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లే వారితో మాట్లాడండి, మీ ఆశలను, కలలను పంచుకోవడం ద్వారా ప్రసన్నం చేసుకోవచ్చు. గ్రామ దేవత–గ్రామ సంరక్షకుడుగ్రామ దేవత ఒక గ్రామానికి లేదా నివాస ప్రాంతానికి మతపరమైన సంరక్షకుడు. కులదేవతలా కాకుండా, గ్రామ దేవత ఏ ఒక్క కుటుంబానికీ ప్రత్యేకం కాదు. ఒక నిర్దిష్ట గ్రామం లేదా ప్రాంతానికి చెందిన వారి సంప్రదాయం ఈ భావనలో అంతర్గతంగా ఉంటుంది. గ్రామాలు ఎంత చిన్నవైనా సంరక్షక దేవతను ఏర్పాటు చేసుకుంటారు. ప్రతి గ్రామంలో ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ, గంగమ్మ, మైసమ్మ ఉంటారు. లింగమంతుల స్వామి, భైరవుడు, కాటమయ్య ఇలా పూజలందుకుంటుంటారు. గ్రామాల్లో ప్రబలే అంటువ్యాధులను దూరంగా ఉంచుతారని, వర్షాలు కురిపిస్తారని, తాము నివసించే ప్రాంతం, గ్రామాలకు రక్షణ కల్పిస్తారని నమ్ముతారు. పండుగలు, జాతరల ద్వారా సామూహికంగా మొక్కులు చెల్లించుకుంటారు. జంతు బలి, కొబ్బరికాయలు, పువ్వులు, పసుపును సమర్పిస్తారు. క్షేత్రపాలకుడు–పవిత్ర భౌగోళిక ప్రాంత సంరక్షకుడుక్షేత్రపాలకుడు అనే పదానికి అక్షరాలా 'ప్రాంత సంరక్షకుడు' అని అర్థం. ఇది సంస్కృత పదాలైన 'క్షేత్ర' (అంటే ప్రాంతం లేదా క్షేత్రం) 'పాల్' (సంరక్షకుడు) నుంచి వచ్చింది. పవిత్ర ప్రాంతాన్ని, ఆలయం సరిహద్దులను ప్రతికూల శక్తుల నుంచి సురక్షితంగా కాపాడడం ఈయన విధి. ప్రాచీన దేవాలయాల్లో క్షేత్రపాలకుని మందిరాలు ప్రత్యేకంగా ఉంటాయి. దైవత్వం మొదట రక్షిస్తుంది, ఆ తర్వాతే ప్రవేశానికి అనుమతిస్తుందని చెప్తుంటారు. అగరుబత్తీలు వెలిగించడం, ఆవనూనె సమర్పించడంతో పాటు ఆలయం లోపలికి వెళ్లే ముందు మందిర ప్రవేశద్వారం వద్ద ఉండే ద్వార పాలకులు, క్షేత్రపాలకులకు నమస్కరించాలి. ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## టెన్త్, డిగ్రీ అర్హతతో దిల్లీ కోర్టుల్లో "641 పోస్టులు" - అప్లికేషన్లు ప్రారంభం!



టెన్త్?, డిగ్రీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్?న్యూస్?. దిల్లీ డిస్ట్రిక్ట్ కోర్టుల తరపున దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (డీఎస్ఎస్–ఎస్‌బీ).. పలు విభాగాల్లో పోస్టుల భర్తీకి ప్రకటన వెలువరించింది. రాత పరీక్ష, స్కిల్ టెస్టు, ఇంటర్వ్యూలతో నియామకాలుంటాయి. ఈ క్రమంలోనే ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు చూద్దాం.

పే రూ. 2,000. మొత్తం ఖాళీలు - 641వయసు: అన్ని పోస్టులకూ 2026 జూన్? 1 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు అప్లై చేసుకోవచ్చు. నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు కేటగిరీని బట్టి పది నుంచి పదిహేనేళ్ల వరకు సడలింపులు వర్తిస్తాయి. టైర్–1లో 90 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. జనరల్ ఇంగ్లిష్ అండ్ కాంప్రహెన్షన్ 50 ప్రశ్నలు, జనరల్ నాలెడ్జ్ (కరెంట్ అఫైర్స్‌తో కలిపి) 20 ప్రశ్నలు, జనరల్ ఇంటెలిజెన్స్ 20 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు చొప్పున 90 మార్కులు. ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు కోత ఉంటుంది. వ్యవధి 90 నిమిషాలు. ఇందులో అర్హులైన వారికి మెరిట్ ప్రకారం డిస్క్రిప్టివ్ పరీక్షకు షార్ట్‌లిస్టు చేస్తారు.

రెండో దశ టైర్–2లోని డిస్క్రిప్టివ్ పరీక్ష: దీనిని 75 మార్కులకు నిర్వహిస్తారు. ఎస్సేకు 30, గ్రామర్‌కు 25, ట్రాన్స్‌లేషన్‌కు 20. ఇందులో అర్హత సాధించినవారిని స్కిల్ పరీక్షకు ఎంపిక చేస్తారు. మూడో దశ టైర్–3 స్కిల్ టెస్టు: ఇందులో భాగంగా 550 పదాల షార్ట్‌హ్యాండ్ డిక్టేషన్‌ను ఐదు నిమిషాల్లో తీసుకోవాలి. దాన్ని 40 నిమిషాల్లో కంప్యూటర్‌పై ట్రాన్‌స్క్రైబ్ చేయగలగాలి. ఇలా రెండు డిక్టేషన్‌లు ఇచ్చి ఎక్కువ మార్కులు వచ్చినదాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారు.

నాలుగో దశ ఇంటర్వ్యూ: టైర్? 3 లో క్వాలిఫై అయిన వారికి దీనిని నిర్వహిస్తారు. దీనికి పది మార్కులు. ఇంటర్వ్యూను దిల్లీ డిస్ట్రిక్ట్ కోర్టులు నిర్వహించి మెరిట్ లిస్టు రూపొందిస్తాయి.

జూనియర్ జ్యుడిషియల్ అసిస్టెంట్: ఈ పోస్టులకు కూడా అభ్యర్థులను నాలుగు దశల్లో సెలెక్ట్? చేస్తారు. టైర్–1లో 120 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. జనరల్ ఇంగ్లిష్ అండ్ కాంప్రహెన్షన్–60 ప్రశ్నలు, జనరల్ నాలెడ్జ్–30 ప్రశ్నలు, జనరల్ ఇంటెలిజెన్స్–30 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు. వ్యవధి 120 నిమిషాలు.

టైర్–2లో డిస్క్రిప్టివ్ టెస్ట్ (ఇంగ్లిష్ లాంగ్వేజ్) ఉంటుంది. దీనిని 100 మార్కులకు కండక్ట్? చేస్తారు.. ఎస్సే–50 మార్కులు, గ్రామర్–30 మార్కులు, ట్రాన్స్‌లేషన్–20 మార్కులు.

టైర్–3 స్కిల్ టెస్టు (ఇంగ్లిష్ లాంగ్వేజ్)లో భాగంగా టైపింగ్ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో నిమిషానికి 40 పదాల వేగంతో టైప్ చేసినవారిని ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.

టైర్–4లో ఇంటర్వ్యూ ఉంటుంది. దీనిని 15 మార్కులకు నిర్వహిస్తారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా కేటగిరీల వారీగా తుది ఎంపిక ఉంటుంది.

ప్రాసెస్ సర్వర్: ఈ పోస్టులకు అభ్యర్థులను మూడు దశల్లో ఎంపిక చేస్తారు. టైర్–1లో రాత పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో 100 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు. వ్యవధి 120 నిమిషాలు. ఇంగ్లిష్, హిందీ, జనరల్ నాలెడ్జ్ (కరెంట్ అఫైర్స్‌తో కలిపి), అరిథ్‌మెటిక్‌ల నుంచి 25 ప్రశ్నలు అడుగుతారు. టైర్–2లో డ్రైవింగ్ టెస్టు ఉంటుంది. ఇది అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో ఎంపికైనవారికి 15 మార్కులకు టైర్? 3 ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

ప్యూన్/ ఆర్డర్లీ/ డాక్ ప్యూన్: ఈ పోస్టులకు అభ్యర్థులను రెండు దశల్లో ఎంపిక చేస్తారు. టైర్–1లో రాత పరీక్ష ఉంటుంది. దీనిని 100 మార్కులకు నిర్వహిస్తారు. ప్రశ్నాపత్రం ఇంగ్లిష్, హిందీల్లో ఉంటుంది. ఇందులో అర్హత సాధించిన వారికి టైర్? 2 ఇంటర్వ్యూ ఉంటుంది. దీనికి 15 మార్కులు. ఈ రెండిటిలో చూపిన ప్రతిభతో కేటగిరీల వారీగా తుది ఎంపిక చేస్తారు.

టైర్–1, టైర్–2ల్లో జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు కనీసం 45 శాతం మార్కులు సాధించాలి.

డీఎస్ఎస్ఎస్‌బీ రాతపరీక్ష, డిస్క్రిప్టివ్, షార్ట్‌హ్యాండ్/ టైపింగ్ టెస్టులను నిర్వహించి

## దుస్తుల శుభ్రత కోసం సర్ఫ్ ఎక్కువ వాడుతున్నారా?



దుస్తులు బాగా శుభ్రమవుతాయన్న అపోహతో చాలామంది వాషింగ్? మెషీన్?లో పరిమితికి మించి లిక్విడ్లు, పౌడర్లు, సర్ఫ్ వేసేస్తారు. ఈ అతి వినియోగమే మిషన్ దెబ్బతినడానికి, దుస్తులు పాడవడానికి, చర్మ సంబంధిత వ్యాధులకు కారణమవుతోంది. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెషీన్?తో పాటు మన ఆరోగ్యం కూడా పది కాలాల పాటు మన్నికగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రసాయనాలతో జాగ్రత్త : దుస్తులు వేశాక, వాషింగ్ మెషీన్?లో పౌడర్లు, సోడాలు వంటివి చేత్తో వేస్తున్నారు. వాటిల్లో కొన్నింటికి మండే గుణం కలిగి అవి చేతి మీద వేసుకోగానే చర్మంపై బొబ్బలు వస్తాయి. కోసుకుపోయినట్లు గాయలవుతాయి. అదే విధంగా చర్మం పొట్టుపొట్టుగా ఊడిపోతుంది. మండుతుంది. ఈ స్థితిని ఎలర్జిటిక్ డెర్మటైటిస్ అంటారు. ఇలా జరక్కుండా రసాయనాలను నేరుగా చేత్తో కాకుండా గ్లౌవ్‌లు ధరించి వేయాలి. డిటర్జెంట్ ఎక్కువైతే అనర్థాలే! : అవసరానికి మించి వాడితే అధిక డిటర్జెంట్ అవశేషాలు దుస్తుల పోగుల మధ్య ఉండిపోతాయి. ఇవి చర్మాన్ని తాకినప్పుడు దురద, చికాకు, ఎలర్జీ, దద్దుర్లకు దారితీస్తాయి. కెమికల్స్ ఎక్కువ వాడడం వల్ల దుస్తుల రంగు త్వరగా వెలిసిపోతుంది. వీటిని మిషన్?లో వేస్తే లోపల , అవశేషాలు పేరుకుపోయి బూజుపడుతుంది. దీంతో మిషన్ పాడైపోతుంది. వాషింగ్ మిషన్ ఉన్నవాళ్లు, అది లేనివాళ్లు దుస్తుల శుభ్రతకు అనేక సర్ఫు, సోడాలు, రసాయనాలు వేస్తారు. వాటిపై అవగాహన కొరవడి ఇష్టానుసారం ఇలా చేస్తారు. దీనివల్ల దుస్తులు బాగా శుభ్రమవుతాయని అనుకుం టారు. ఆ వేసేవి దుస్తులపై పేరుకుపోయి చర్మ సంబంధిత వ్యాధులకు దారితీస్తాయి. ఏదీ పరిమితికి మించి వేయకూడదు. కొందరు వాటిని చేతులతో పట్టుకుంటారు. వాటికి మండే గుణం ఉంటుంది. ఇవి స్కిన్?కు ఇరిటేట్ అయ్యే పదార్థాలు. అందువల్ల నేరుగా చేతులతో హ్యాండిల్ చేయకూడదు. సాధ్యమైనంత వరకు గ్లౌవ్ ధరించాలి. – ఆచార్య ఇందిర, అసోసియేట్ ప్రొఫెసర్?, చర్మ వ్యాధుల విభాగం, ఏలూరు బోధనాసుపత్రి

డిటర్జెంట్ సరైన కొలతలు! : మిషన్?లో సగం వరకు దుస్తులు ఉంటే కేవలం రెండు టేబుల్ స్పూన్ల డిటర్జెంట్ పొడి, 30 నుంచి 60 ఎంఎల్ లిక్విడ్ డిటర్జెంట్ వేసుకుంటే సరిపోతుంది. అదే బాగా మురికిపట్టి ఉంటే 3 నుంచి 4 స్పూన్ల పొడి లేదా 90 ఎంఎల్ లిక్విడ్ వాడొచ్చని నిపుణులు చెబుతున్నారు. దుస్తులు ఉతికిన తర్వాత డిటర్జెంట్ వాసన వస్తుంటే దాని మోతాదును ఒక 20–25 శాతం తగ్గించాలని అర్థం. మన నివాస ప్రాంతంలో ఉండేది హార్డ్ వాటర్ అయితే డిటర్జెంట్ కొంచెం ఎక్కువ అవసరమవుతుంది. మంచినీరు అయితే తక్కువ డిటర్జెంట్ సరిపోతుంది.

ప్రస్తుతం మార్కెట్లో టాప్?లోడ్, ఫ్రంట్ లోడ్ రెండు రకాల వాషింగ్ మెషిన్లు ఉన్నాయి. ఏవి తీసుకున్నా తక్కువ శబ్దం చేసేవి, తేమ త్వరగా బయటకు పోయి తుప్పు పట్టనివి ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇంట్లో మిషన్? చెడిపోతే తలెత్తే ఇబ్బందులు మామూలుగా ఉండవు. ఇంటినిండా బట్టలు పేరుకుపోతాయి. అలా అని దాన్ని పునరుద్ధరించాక ఒకేసారి వాటిని మిషన్?లో పడేయకూడదు. మిషన్ సామర్థ్యానికి మించి బట్టలు వేయకూడదు. ఎక్కువ దుస్తులు వేస్తే మోటారు బెల్డ్?పై తీవ్రమైన ఒత్తిడి పడి త్వరగా పాడవుతాయి. ఆపై శుభ్రంగా క్లీన్ కావు. పరిమిత సంఖ్యలోనే ఉతకడం అన్నింటికి సురక్షితంచీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## పోషకాహారం పై అవగాహన కల్పించాలి
# ఎమ్మెల్యే రోషన్ కుమార్

**కామవరపు కోట, అక్టోబర్ 8, :** పోషకాహారం పై గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు అవగాహన కల్పించాలని చింతలపూడి ఎమ్మెల్యే రేషన్ కుమార్ సూచించారు. గురువారం కామవరపుకోటలో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన పోషణ్ మాసం... సేవా సంకల్పం అభియాన్ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. చిరుధాన్యాలతో చేసిన ఆహారం, బాలామృతం నమూనాలను తిలకించి... నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని... తల్లులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు, ఏఎంసీ మాజీ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి గంటా సుధీర్ బాబు, కోనేరు మోహన్, ఐసిడిఎస్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన వారికి ప్రోత్సాహం
# ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు



**కామవరపుకోట, అక్టోబర్ 8 :** ప్రతిభ చాటిన వారికి ప్రోత్సహించడం ద్వారా మరింత మెరుగ్గా రాణిస్తారని సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు పేర్కొన్నారు. ఇటీవల స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న హాస్టల్ వార్డెన్ అంజనా, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ బొబ్బిలి డాన్ దివాకర్ లను లేడీస్ హాస్టల్ ప్రాంగణంలో సత్కరించారు. ఈ సందర్భంగా వార్డెన్ అంజన, ఎస్ఎంసి చైర్మన్ డాన్ దివాకర్ మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కరించటం మాలో మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు కోసం చదువుకోవాలని, బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, హాస్టల్ తో పాటు గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బాలికలు బాడ్ టచ్, గుడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. సౌజన్ సాయి పుట్టినరోజు సందర్భంగా వంద మంది విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు టీవీఎస్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మున్నంగి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ రత్నమాల, ఎస్ఎంసి డైరెక్టర్లు బందెల రాజు, బందెల కిషోర్, మల్లెల్లి కాంతారావు, విద్యార్థినులు పాల్గొన్నారు

## సీనియర్ సివిల్ జడ్జి మరియు ఋూూూ కార్యదర్శి శ్రీమతి ఎ. శ్రీదేవిచే బాలబాలికల సంరక్షణ గృహాల పరిశీలన

● అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (సెషన్స్ డివిజన్, నాంపల్లి, హైదరాబాద్) కార్యదర్శి శ్రీమతి ఎ. శ్రీదేవి, ఈ రోజు సైదాబాద్‌లోని 'దివ్య జ్యోతి' బాలుర సంరక్షణ గృహం మరియు 'వైదేహి' బాలికల సంరక్షణ గృహాలను సందర్శించారు.ఈ పర్యటనలో, శ్రీమతి ఎ. శ్రీదేవి పిల్లలతో ముచ్చటించి, వారి విద్య, ఆరోగ్యం, భద్రత, ఆహారం, వసతి, దైనందిన అవసరాలు మరియు వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఆరా తీశారు.సంరక్షణ గృహాలలో కల్పించిన వసతులను పరిశీలించిన అనంతరం, పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు వారికి అనుకూలమైన (చైల్డ్-ఫ్రెండ్లీ) వాతావరణాన్ని కల్పించాలని ఆమె యాజమాన్యం మరియు సిబ్బందికి సూచించారు.పిల్లల హక్కులు మరియు వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం, సేవల గురించి అవగాహన కల్పించాలని కూడా ఆమె ఆదేశించారు. ప్రతి బిడ్డకూ నాణ్యమైన విద్య, సంరక్షణ మరియు భద్రత లభించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సంరక్షణ గృహాల నిర్వాహకులు, సిబ్బంది మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ACB వలలో నిర్మల్ జిల్లా, ఖానాపూర్ రేంజ్ డివిజన్‌కు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్.

● అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



నిర్మల్ జిల్లా, ఖానాపూర్ రేంజ్ డివిజన్‌కు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీ ఐండ్ల రవీందర్, ఫిర్యాదుదారునికి చెందిన టింబర్ డిపో లైసెన్స్ పునరుద్ధరణ కోసం తనిఖీ నివేదికను పరిశీలించి ఉన్నతాధికారులకు పంపే అధికారిక పనిని చేయడానికి రూ. 12,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఆదిలాబాద్ రేంజ్ ూాజదీ అధికారులకు రెడ్-హ్యాండెడ్‌గా (అడ్డంగా) పట్టుబడ్డారు.ఆరోపిత అధికారి వద్ద నుండి రూ. 12,000 లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. తద్వారా, అక్రమ ప్రయోజనం పొందేందుకు ూాూ తన విధులను అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు.అందువల్ల, ూాను అరెస్టు చేసి కరీంనగర్‌లోని గౌరవనీయులైన ూాజు ఃూాజదీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి.సెల్ ఫోన్ నంబర్-1064 (టోల్ ఫ్రీ నంబర్):ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యల కోసం ప్రజలుటోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా తెలంగాణను సంప్రదించవచ్చు: వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణను సంప్రదించడానికి వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో యొక్క్ ప్రదర్శించబడింది. బాధితుడు/ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన మహిళను కలిసిన బ్యాంక్ మేనేజర్.. తర్వాత ఏం జరిగిందంటే

**గువాహటి:** ఒక బ్యాంక్ మేనేజర్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో మహిళ పరిచయమైంది. ఆమె తన నివాసానికి ఆహ్వానించడంతో అతడు అక్కడకు వెళ్లాడు. గదిలో ఆ మహిళతో బ్యాంక్ మేనేజర్ ఉండగా కొందరు వ్యక్తులు లోపలకు వచ్చి వీడియో రికార్డ్ చేశారు. అతడ్ని బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి లక్షలు వసూలు చేశారు. అస్సాంలోని జోర్హాట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. టిన్సుకియాకు చెందిన ఒక ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్‌కు జూలైలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా జోర్హాట్‌కు చెందిన ఒక మహిళ పరిచయమైంది. ఆగస్ట్ 14న ఆ బ్యాంక్ మేనేజర్‌ను జోర్హాట్‌కు రమ్మని ఆమె పిలిచింది. దీంతో అర్ధరాత్రి దాటిన తర్వాత అతడు అక్కడకు చేరుకున్నాడు. ఆ మహిళను కలిశాడు.కాగా, సియోని అలీ ప్రాంతంలోని ఒక అద్దె ఇంటికి ఆ బ్యాంక్ మేనేజర్‌ను ఆ మహిళ తీసుకెళ్లింది. వారిద్దరూ గదిలో ఉండగా కొందరు వ్యక్తులు తలుపు తట్టారు. ఆ మహిళ డోర్ తీయగానే వారు లోపలకు వచ్చారు. బ్యాంక్ మేనేజర్‌ను వీడియో రికార్డ్ చేశారు. ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని, అతడి కుటుంబ సభ్యులకు పంపుతామని బెదిరించారు. ఆ వ్యక్తిని తొలుత రూ.2 లక్షలు డిమాండ్ చేశారు. భయపడిన ఆ బ్యాంక్ మేనేజర్ ఆ డబ్బు ఇవ్వగా మరో లక్ష కూడా అతడి నుంచి బలవంతంగా వసూలు చేశారు.మరోవైపు ఆ తర్వాత కూడా ఆ వ్యక్తులు బ్యాంక్ మేనేజర్‌ను మరో రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. పదేపదే బెదిరింపులకు



పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో చివరకు అక్టోబర్ 2న ఆ వ్యక్తి జోర్హాట్ పోలీసులను ఆశ్రయించాడు. హనీ ట్రాప్, బలవంతపు వసూళ్లపై ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు, జోర్హాట్‌లోని గర్మూర్ ప్రాంతానికి చెందిన సంజీబ్ దాస్, అంకిత్ పాల్‌ను అరెస్ట్ చేశారు. అయితే ఈ ముఠా కార్యకలాపాలకు ప్రధాన సూత్రధారి మొరోమి దాస్ నియోగ్ అని పోలీసులు గుర్తించారు. ఆ మహిళను వెతకడం కోసం ఒక పోలీస్ బృందాన్ని దిబ్రుగఢ్‌కు పంపారు. చివరకు నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఆమెను అరెస్ట్ చేశారు.అలాగే ఈ కేసులో ప్రమేయం ఉన్న బేబీ బోరా అనే మరో మహిళ, ఆమె భర్త అంకిత్ బోరాను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యాపారవేత్తలతో సహా ఆర్థికంగా స్థిరపడిన వ్యక్తులను ఈ ముఠా లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారి కార్యకలాపాలపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## వృద్ధ దంపతులను కారుతో ఢీకొట్టిన మహిళ.. తర్వాత ఆమె ఏం చేసిందంటే?



**న్యూఢిల్లీ:** కారు నడిపిన ఒక మహిళ, రోడ్డుపై నడుస్తున్న వృద్ధ దంపతులను ఢీకొట్టింది. దీంతో వారిద్దరూ ఎగిరి రోడ్డుపై పడ్డారు. ఆ మహిళ కారు నుంచి కిందకు దిగింది. ఆ వృద్ధ దంపతులు బతికి ఉన్నారో లేదోనని పరిశీలించింది. ఆ తర్వాత కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం సుమారు 8.45 గంటల సమయంలో పశ్చిమ ఢిల్లీలోని కీర్తి నగర్ ఆర్య సమాజ్ మందిరం సమీపంలో హ్యుందాయ్ క్రెటా వేగంగా దూసుకువచ్చింది. రోడ్డు పక్కన నడుస్తున్న 70 ఏళ్లు పైబడిన వృద్ధ దంపతులను కారు నడుపుతున్న మహిళ ఢీకొట్టింది. దీంతో వారిద్దరూ గాలిలోకి ఎగిరి రోడ్డుపై పడ్డారు. కాగా, కారు నడిపిన మహిళ కిందకు దిగాలా వద్దా అని కొంతసేపు ఆలోచించింది. కారు డోర్ తెరిచి మూసింది. కొన్ని క్షణాల తర్వాత కారు నుంచి బయటకు వచ్చింది. గాయపడిన ఆ వృద్ధ దంపతులను ఆ మహిళ పరిశీలించింది. వారు బతికి ఉండటంతో ఆ మహిళ తన చేతులు జోడించి దేవుడికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానికులు ఆ వృద్ధ దంపతులను పైకి లేపి సపర్యలు చేస్తుండగా ఆ మహిళ మెల్లగా జారుకున్నది. కారు ఎక్కి అక్కడి నుంచి ఆమె వెళ్లిపోయింది.మరోవైపు రోడ్డుపై బోర్లా పడటంతో వృద్ధుడి ముఖం, తలకు గాయాలయ్యాయి. ఆయన భార్య కూడా గాయపడింది. స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు.ఆ తర్వాత కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆ వృద్ధ దంపతులను 79 ఏళ్ల దయానంద్, 71 ఏళ్ల కుసుమ్‌గా గుర్తించారు. వారి ఇద్దరు పిల్లలు అమెరికాలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు.ఆ వృద్ధ దంపతులను కారుతో ఢీకొట్టిన మహిళను 49 ఏళ్ల నవలీన్ కౌర్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు. ఆ కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. అజాగ్రత్తగా వాహనం నడపడం, గాయాలకు కారణం కావడం వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. అయితే ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# నీళ్లడిగిన రైతులకు శిక్షలా?



**హైదరాబాద్, అక్టోబర్ 8:** 'సాగునీళ్లడిగిన రైతుల చేతులకు బేడీ లు వేస్తరా? అక్రమ కేసులు పెట్టి వేధిస్తరా? ఇది కాంగ్రెస్ సర్కార్ దిగజారుడుతనానికి నిదర్శనం' అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి జూరాల నుంచి నీళ్లు విడుదల చేయాలని కోరిన రైతులపై కేసులు నమోదు చేయడం అత్యంత హేయమని ఎక్స్ వేదికగామండిపడ్డారు. ప్రభుత్వం బేషరతుగా కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌కూ బాబుకు పట్టిన గతే: నిరంజన్‌రెడ్డి

ఉమ్మడి రాష్ట్రంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాజీ సీఎం చంద్రబాబుకు పట్టిన గతే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికీ పడుతుందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. నాడు చంద్రబాబు పాలనలో కరెంట్ బిల్లుల పేరిట గట్టు మండలంలోనే రైతులపై 3వేల కేసులు మోపారని ధ్వజమెత్తా రు. పొలాలను ఎండబెట్టి, హకుగా నీళ్లడిగిన అన్నదాతలపై పెడుతున్న ఈ కేసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి భస్మాసుర హస్తంలా మారడం ఖాయమని స్పష్టంచేశారు. అన్నదాతలపై కేసు లు నమోదు చేయడాన్ని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రైతులను నేరస్తుల్లా చూస్తరా?: కొప్పుల

రక్తం ధారపోసి పండించిన పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే తట్టుకోలేక రోడ్డెకిన రైతులను నేరస్తుల్లా చూడటం ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరిని స్పష్టం చేస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరిన రైతులపై కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని ఒక ప్రకటనలో మండిపడ్డారు.ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రభుత్వం బేషరతుగా కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌కూ బాబుకు పట్టిన గతే: నిరంజన్‌రెడ్డి

ఉమ్మడి రాష్ట్రంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాజీ సీఎం చంద్రబాబుకు పట్టిన గతే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికీ పడుతుందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. నాడు చంద్రబాబు పాలనలో కరెంట్ బిల్లుల పేరిట గట్టు మండలంలోనే రైతులపై 3వేల కేసులు మోపారని ధ్వజమెత్తా రు. ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి జూరాల నుంచి నీళ్లు విడుదల చేయాలని కోరిన రైతులపై కేసులు నమోదు చేయడం అత్యంత హేయమని ఎక్స్ వేదికగామండిపడ్డా రు. ప్రభుత్వం బేషరతుగా కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..రైతులను నేరస్తుల్లా చూస్తరా?: కొప్పుల

రక్తం ధారపోసి పండించిన పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే తట్టుకోలేక రోడ్డెకిన రైతులను నేరస్తుల్లా చూడటం ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరిని స్పష్టం చేస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు.కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరిన రైతులపై కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని ఒక ప్రకటనలో మండిపడ్డారు.ఆగ్రహం వ్యక్తంచే శారు.ప్రభుత్వం బేషరతుగా కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరిన రైతులపై కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని ఒక ప్రకటనలో మండిపడ్డారు.రేవంత్‌కూ బాబుకు పట్టిన గతే: నిరంజన్‌రెడ్డి

ఉమ్మడి రాష్ట్రంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాజీ సీఎం చంద్రబాబుకు పట్టిన గతే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికీ పడుతుందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. నాడు చంద్రబాబు పాలనలో కరెంట్ బిల్లుల పేరిట గట్టు మండలంలోనే రైతులపై 3వేల కేసులు మోపారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ పాలనలో అన్నదాతల చేతులకు బేడీలు వేయడం, తప్పుడు కేసులు పెట్టడం నిత్యకృత్యంగా మారిందని మండిపడ్డారు.అన్నదాతలపై కేసులు నమోదు చేయడాన్ని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రైతులను నేరస్తుల్లా చూస్తరా?: కొప్పులరక్తం ధారపోసి పండించిన పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే తట్టుకోలేక రోడ్డెకిన రైతులను నేరస్తుల్లా చూడటం ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరిని స్పష్టం చేస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు.మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. నాడు చంద్రబాబు పాలనలో కరెంట్ బిల్లు ల పేరిట గట్టు మండలంలోనే రైతులపై 3వేల కేసులు మోపారని ధ్వజమెత్తారు. ఎండిపో తున్న పంటలను కాపాడుకోవడానికి జూరాల నుంచి నీళ్లు విడుదల చేయాలని కోరిన రైతుల పై కేసులు నమోదు చేయడం అత్యంత హేయమని ఎక్స్ వేదికగామండిపడ్డారు. ప్రభుత్వం బేషరతుగా కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..రైతులను నేరస్తుల్లా చూస్తరా?: రక్తం ధారపోసి పండించిన పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే తట్టుకోలేక రోడ్డెకిన రైతులను నేరస్తుల్లా చూడటం ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరిని స్పష్టం చేస్తున్నదని కొప్పులవనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరిన రైతులపై కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని ఒక ప్రకటనలో మండిప డ్డారు.ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగునీరు అందిం చి ఆదుకోవాల్సిన పాలకులే వారిపై కేసులు పెట్టడం శోచనీయమని పేర్కొన్నారు. రైతులపై మోపిన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## బీసీ గణన చేయకుంటే గుణపాఠం తప్పదు



**హైదరాబాద్, అక్టోబర్ 8 :** జనగణనలో బీసీ గణన కాలమ్ చేర్చకుంటే బీజేపీ సర్కార్‌కు గుణపాఠం తప్పదని ఓబీసీ సంఘాలు హెచ్చరించాయి. ఈ మేరకు డిసెంబర్14న పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చాయి. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఓబీసీ సంఘాల జాతీయ సదస్సు గురువారం జరిగింది. సదస్సులో అఖిలపక్ష పార్టీల నేతలతోపాటు అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ జనగణనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఓబీసీ సంఘాల జాతీయ సదస్సు గురువారం జరిగింది. సదస్సులో అఖిలపక్ష పార్టీల నేతలతోపాటు అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలు ఓబీసీ కాలమ్ చేర్చాలని, తప్పదని ఓబీసీ సంఘాలు హెచ్చరించాయి. ఈ మేరకు డిసెంబర్ పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చాయి.జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఓబీసీ సంఘాల జాతీయ సదస్సు గురువారం జరిగింది. సదస్సు గురువారం జరిగిం ది. సదస్సులో అఖిలపక్ష పార్టీల నేతలతోపాటు అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఓబీసీ సంఘాల జాతీయ సదస్సు గురువారం జరిగింది. సదస్సులో అఖిలపక్ష పార్టీల నేతలతోపాటు అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలు హాజరై ప్రసంగించారు. ఓబీసీ కాలమ్ చేర్చాలని, తప్పదని ఓబీసీ సంఘాలు హెచ్చరించాయి.అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఓబీసీ సంఘాల జాతీయ సదస్సు గురువారం జరిగింది. ఈ మేరకు డిసెంబర్14న పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చాయి.జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ సదస్సులో అఖిలపక్ష పార్టీల నేతలతోపాటు అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ జనగణనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారులేదంటే జనగణనను బహిష్కరిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 14, 15 తేదీల్లో చలోఢిల్లీ, పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చారు. సదస్సులో రాజా, రామకృష్ణ, హనుమంతరావు, పప్పూయాదవ్, యోగేంద్రయాదవ్, అరుణ్, కేశనశంకర్‌రావు, ఇక్బాల్‌హన్సారి, ఓబీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి చేనులో బైక్ నడిపిన యువ రైతు.. ఈ వీడియో చూశారా..?



కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతన్నల కష్టాలు ఎలా ఉన్నాయో కండ్లకు కట్టినట్టు చూపించే ఎన్నో దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయని తెలిసిందే. ఓ వైపు ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం.. మరోవైపు కరెంట్ కోతలతో పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక అన్నదాతలు సతమతమవుతున్నారు.వరి పంటను ఎలాగైనా కాపాడుకోవాలని కొందరు రైతులు ట్యాంకర్లతో నీరు పారించి నేలను తడిపిస్తుంటే.. మరికొందరు రైతులేమో చేసేదేమి లేక రోజూ వేల రూపాయలు ఖర్చు పెడుతూ జనరేటర్ల సాయంతో నీటిని పారపెడుతున్నారు. ఇక మరికొంత మంది రైతులేమో ఎండిపోయిన వరిపంటలో పశువులను మేపుతున్నారు. ఓ యువరైతు తమ పరిస్థితి ఎలా ఉందో తెలిపేందుకుదృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయని తెలిసిందే. ఓ వైపు ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం..పంటను ఎలాగైనా కాపాడుకోవాలని కొందరు రైతులు ట్యాంకర్లతో నీరు పారించి నేలను తడిపిస్తుంటే.. మరికొందరు రైతులేమో చేసేదేమి లేక రోజూ వేల రూపాయలు ఖర్చు పెడుతూ జనరేటర్ల మరోవైపు కరెంట్ కోతలతో పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక అన్నదాతలు సతమతమవుతున్నారు.జనరేటర్ల సాయంతో నీటిని పారపెడుతున్నారు. ఇక మరికొంత మంది రైతులేమో ఎండిపోయిన వరిపంటలో పశువులను మేపుతున్నారు. ఓ యువరైతు తమ పరిస్థితి ఎలా ఉందో తెలిపేందుకుదృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయని తెలిసిందే. ఓ వైపు ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం..ఎండిపోయిన వరి పొలంలో బైక్ నడిపి నిరసన తెలిపాడు. మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గం ఖానాపూర్ గ్రామంలో కరెంట్ కోతలతో, సాగునీరు లేక పంటలు ఎండిపోయాయని.. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని భావించిన రైతు శ్రావణ్ కుమార్ బైక్‌పై వరిలో తిరుగుతూ వినూత్న రీతిలో నిరసన తెలియజేశాడు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## పారదర్శకంగా మద్యం దుకాణాలకు లాటరీ

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో ప్రక్రియ



**విజయవాడ, అక్టోబర్ 08, 2026 :** జిల్లాలో రెన్యువల్ కాకుండా మిగిలిన మద్యం దుకాణాలకు గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లాటరీ ప్రక్రియ (డ్రా ఆఫ్ లాట్స్) జరిగింది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ముగిసింది. 2026-27 సంవత్సరానికిగాను ప్రభుత్వం ప్రకటించిన రెన్యువల్ విధానంలో జిల్లాలోని 124 మద్యం దుకాణాలకుగాను 106 మద్యం దుకాణాలు రెన్యువల్ అయ్యాయి. రెన్యువల్ కాని 18 మద్యం దుకాణాలకు జిల్లా కలెక్టర్ వారిచే గెజిట్ నోటిఫికేషన్ నెం.73 (తేదీ: 24.09.2026)వ తేదీన జారీచేయడం జరిగింది. నిబంధనల ప్రకారం ఒక నిర్దిష్ట దుకాణానికి కనీసం నాలుగు దరఖాస్తులు అందినప్పుడే ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు. దీన్ని అనుసరించి 16 మద్యం దుకాణాలకు నాలుగు లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. దీంతో లాటరీ ద్వారా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో దుకాణాల కేటాయింపునకు లాటరీ ప్రక్రియను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాస్‌రావు, ఎన్టీఆర్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి.రామశివ, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయిస్తే.. ఆరోగ్యం, పనితీరు మెరుగే!

- మానసిక ఒత్తిడిని తొలిదశలోనే గుర్తించి అధిగమించాలి: డా. జి.సమరం
- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యవేక్షణలో విజయవంతంగా మానసిక ఆరోగ్య కార్యక్రమాలు



**విజయవాడ, అక్టోబర్ 08, 2026 :** మానసిక ఒత్తిడిని తొలిదశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం, పనితీరు మెరుగుపడతాయని ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి.సమరం తెలిపారు. ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా వ్యక్తిగత సామర్థ్యాన్ని పెంచుకోవచ్చన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యోగుల కోసం ఆకర్ష ఫౌండేషన్, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సైకాలజిస్ట్ డా. టి.ఎస్.రావు అధ్యక్షత వహించారు. ఉద్యోగులు ఒత్తిడిని నిర్వహించుకునే విధానంపై డా. జి.సమరం విలువైన సూచనలు చేశారు. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల నిద్ర, ఆకలి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత వంటి అంశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజూ నడక, తగినంత నిద్ర, కుటుంబ సభ్యులతో సమయం గడపడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చన్నారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న మానసిక ఆరోగ్య కార్యక్రమాల్లో ఇది 20వ కార్యక్రమమని తెలిపారు. ఉద్యోగులు మానసికంగా ఉత్సాహంగా, ఆరోగ్యంగా పనిచేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు కవిత, జగదీష్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై సూచనలు అందించారు. ప్రత్యేక కౌన్సెలింగ్ లో పలువురు ఉద్యోగులు నిపుణులతో తమ వ్యక్తిగత సమస్యలను చర్చించి సలహాలు పొందారు. కార్యక్రమంలో ఆకర్ష ఫౌండేషన్ చైర్మన్ డా. శంకరరావు, కలెక్టరేట్ నోడల్ అధికారి జి.జ్యోతి, సైకాలజిస్టులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, అక్టోబర్, 8 :** అర్హులైన ప్రతీ ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు ఈనెల 8వ తేదీ నుండి జిల్లాలో ఇంటింటికీ వెళ్లి, ఆ ఓటర్ల ప్రస్తుత స్థితిని పునఃపరిశీలిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. 'ప్రత్యేక సమగ్ర సవరణ - 2026' భాగంగా నోటీసు దశలో (గైర్హాజరైన, స్థానచలనం చెందిన, మరణించిన లేదా ద్వంద్వ నమోదు కలిగిన) ఓటర్లు/అనర్హ ఓటర్ల స్థితిని పునఃపరిశీలించడం మరియు కొత్త ఓటర్లు/జాబితాలో చేరని ఓటర్ల నమోదు కోసం ఒక 'ప్రత్యేక కార్యక్రమాన్ని' చేపట్టాలని కమిషన్ నిర్ణయించిందన్నారు. తొలగించిన ఓటర్లను స్థితిని బిఎల్వోలు పరిశీలిస్తారని, తొలగించిన ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాల్లో పరిశీలనకు ఉంచుతారన్నారు. ఈ సందర్భాలలో ఏదైనా ఓటరు పేరు పొరపాటున తొలగించబడినట్లు గుర్తిస్తే, వారికి 'ఫారం-6' నింపే అవకాశం కల్పించబడుతుందన్నారు. "అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటర్ల జాబితాలో చేర్చడం మరియు అనర్హుల పేర్లను తొలగించడం కార్యక్రమంలో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 'నిరంతర అప్‌డేషన్' ప్రక్రియ ద్వారా వారి పేరు ఓటర్ల జాబితాలో చేర్చబడుతుందన్నారు. .జిల్లాలో 2026 (ప్రత్యేక సారాంశ సవరణ) కింద తుది ఓటర్ల జాబితా 16.10.2026న ప్రచురించబడుతుందన్నారు. ఈనెల 16వ తేదీన ప్రచురించబడే తుది జాబితాలో పేరు లేని ఓటర్లు మరియు తదుపరి అర్హత తేదీలలో అర్హత సాధించే వ్యక్తులు, 'నిరంతర అప్‌డేషన్' సమయంలో తమ పేరు నమోదు కోసం 'ఫారం-6'ను సమర్పించవచ్చన్నారు.

## టీచర్ గా మారిన ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు/దెందులూరు, అక్టోబర్, 8 :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన అందిస్తున్నామని, అందుకు తగిన విధంగా విద్యార్థులు కష్టంతో కాక ఇష్టంతో విద్య నభ్యసించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యార్థులకు ఉద్బోధించారు. దెందులూరు మండలం సింగవరంలోని శ్రీ మావులేటి సోమరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన , విద్యార్థుల ప్రతిభ స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య, నోట్ పుస్తకాలూ, యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగ్ లు వంటివి ఉచితంగా అందిస్తూ, మధ్యాహ్న భోజనం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ క్లాస్ రూంలు, క్రీడా మైదానాలు, ల్యాబ్ లు, వంటి మౌలిక సదుపాయాలు అన్నీ ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన టీచర్స్ విద్యా బోధనా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న చేయూతతో విద్యార్థులు విద్యపై దృష్టి కేంద్రీకరించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి పెరిగిందన్నారు. ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయులు నిర్దేశించిన సమయానికి పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ సుమతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో 38 క్షయరహిత పంచాయతీలు



- క్షయరహిత సమాజ నిర్మాణానికి సమష్టి కృషి
- సీహెచ్‌వోలకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, అక్టోబర్ 08, 2026 :** దేశవ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో జోష్ (జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్) కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా గురువారం ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో 38 గ్రామ పంచాయతీలను క్షయరహిత పంచాయతీలుగా గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చేతులు మీదుగా ఎంపికైన 38 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు (సీహెచ్‌వోలు)లకు సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలను క్షయరహిత పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బంది, యువత, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, చికిత్సను పూర్తిగా అందించడం, ప్రజల్లో టీబీపై అవగాహన కల్పించడం ద్వారా జిల్లాను క్షయరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షయ నివారణ అధికారి డాక్టర్ టి.రమేష్, జిల్లా క్షయ నివారణ అధికారి డా. బి.భాను నాయక్, జిల్లా యువజన అధికారి ప్రదీప్, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ ధీరజ్, మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, జాతీయ క్షయ నివారణ కార్యక్రమం (ఎన్‌టీఈపీ) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నాం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

- ఓటర్ల జాబితాలు, ఎన్నికల సామగ్రి, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి



**విజయవాడ, అక్టోబర్ 08, 2026 :** స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీఈఓలు, మున్సిపల్ కమిషనర్లు, జెడ్పి సీఈవోలు, డీపీవోలు,సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్.. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. ఎన్నికల ముందు తీసుకోవాల్సిన చర్యలతో పాటు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్లలో వసతులు, సిబ్బంది శిక్షణ తదితరాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు సన్నద్ధత, అవసరమైన సామగ్రి, పోలింగ్ స్టేషన్లలో అవసరమైన ప్రాథమిక వసతులు, ఎన్నికల సిబ్బంది శిక్షణను మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ప్రి-పోలింగ్, పోలింగ్ రోజు, కౌంటింగ్, సిబ్బంది విధులు, బాధ్యతలకు సంబంధించిన మాడ్యూల్ వారీ శిక్షణ వీడియోలు, లింకులను అందుబాటులో ఉంచాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీపీవో టి.సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులందరికీ రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



కలెక్టర్ వెట్రి సెల్వి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ఏలూరు/దెందులూరు, అక్టోబర్, 8 :** మార్చి 2027లోగా జిల్లాలోని రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. దెందులూరు మండలం సింగవరంలో గురువారం దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తో కలిసి పట్టాదారు పాస్ పుస్తకాలను కలెక్టర్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎటువంటి తప్పులు లేకుండా, 13 పటిష్టమైన భద్రతా ఫీచర్లతో పట్టా దారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. మార్చి , 2027లోగా జిల్లాలోని రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతీ నెల 20, నుండి 30 గ్రామాలలో రీసర్వే పనులను పూర్తిచేసి, తదుపరి నెలలో రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ముద్రించి రైతులకు అందిస్తున్నామన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎటువంటి తప్పులేని, రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పాస్ పుస్తకాల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను తెలుసుకుని పట్టాదార్ పాస్ పాస్ పుస్తకాల పంపిణీని జిల్లా యంత్రాంగం నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ సందర్భంగా సింగవరం పరిధిలో రెండు ఎకరాల ప్రభుత్వము ఉందని దాన్ని కొంత మంది ఆక్రమించారని పర్వతనేని రామకృష్ణ జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడంతో దాని విచారణ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఏలూరు ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ సుమతి, దెందులూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, సీతంపేట బ్యాంక్ అధ్యక్షుడు యలమర్తి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు నాగన్న బోయిన సత్యనారాయణ,
స్థానిక ప్రముఖులు పరసా వెంకట్రావు, పర్వతనేని రామకృష్ణ, బోడ్డేటి మో హన్ బాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

## సరస్ మేళాకు సమగ్ర ఏర్పాట్లు..

- దేశం నలుమూలల నుంచి నుంచి 600 స్టాళ్ల వరకు ఏర్పాటు
- నాణ్యవంతమైన హస్తకళా, చేనేత ఉత్పత్తుల ప్రదర్శన
- స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, అక్టోబర్ 08, 2026 :** ఈ నెల 13వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జాతీయస్థాయి సరస్ అజీవిక మేళాను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఎన్ఆర్ఎల్ఎం డైరెక్టర్ డా. మోలిశ్రీ, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు సరస్ మేళాకు పున్నమి ఘాట్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడారు. దేశం నలుమూలల నుంచి 600 వరకు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని.. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఒకే వేదికపై తెచ్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. హస్తకళా ఉత్పత్తులు, చేనేత ఉత్పత్తులను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయ కళలు, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగర ప్రజలతో పాటు ఎన్టీఆర్ జిల్లా ప్రజలు, సందర్శకులు సరస్ మేళాను పెద్ద సంఖ్యలో సందర్శించి, వివిధ రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. గౌరవ రాష్ట్రపతితో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం దసరా ఉత్సవాలతో పాటు విజయవాడ ఉత్సవ్, సరస్ మేళా.. ఇలా మూడు కార్యక్రమాలు ఒకేసారి జరగనుండటంతో అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. గౌరవ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమష్టిగా కార్యక్రమాల విజయవంతానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల నిర్వహణ,



ఆదాయ అవకాశాలను ప్రశంసించిన తెలంగాణ రైతులు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల నిర్వహణ, నమూనాలు, రైతులకు లభిస్తున్న ఆదాయ అవకాశాలను పరిశీలించిన తెలంగాణ రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి వ్యక్తం చేసిప్రశంసించారు. రైతుల విజ్ఞాన యాత్రలో భాగంగా రాష్ట్రంలో అమలవుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏ.పి.సి.ఎన్.ఎఫ్) విధానాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు తెలంగాణకు చెందిన సుమారు 50 మంది రైతుల బృందం గురువారం (08-10-26) ఎన్టీఆర్ జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది.
ఈ సందర్భంగా కంద్రపాడు గ్రామానికి చెందిన రైతు శ్రీ వెంకటప్ప రెడ్డి అభివృద్ధి చేసిన 5 అంచెల నమూనా, సమీకృత చేపల చెరువు, కూరగాయల నమూనా, బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ (బి.ఆర్.సి)లను తెలంగాణ రైతులు పరిశీలించారు. వివిధ పంటలను సమన్వయంతో సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను తెలుసుకున్నారు. ఘనజీవామృతం, ద్రవజీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం, విత్తన గుళికల తయారీ విధానాలను తెలంగాణ రైతులు ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి తయారీ, వినియోగంపై అవగాహన పొందారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన ఇన్‌పుట్లు స్థానికంగా అందుబాటులో ఉండటం, వాటి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను ఎపీసీఎన్ఎఫ్ అధికారులు వివరించారు.
అనంతరం వత్సవాయి మండలం పోచవరం గ్రామంలోని శ్రీ ప్రభుదాసు నిర్వహిస్తున్న ఎనీ టైం మనీ (ఏ.టి.ఎం) నమూనా, శ్రీమతి ఆదిలక్ష్మి సాగు చేస్తున్న వరి ఏ-గ్రేడ్ నమూనా, శ్రీమతి డి. రాజలక్ష్మి సాగు చేస్తున్న పత్తి ఏ-గ్రేడ్ నమూనాలను కూడా తెలంగాణ రైతులు సందర్శించారు. వివిధ పంటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల అమలు, పంటల నిర్వహణ, రైతులకు లభిస్తున్న ఆదాయ అవకాశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను సంబంధిత అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీ జి. శ్రీనివాసరావు, బోనకల్లు మండల ఏ.డి.ఏ శ్రీమతి ఐ. వాణిశ్రీ, ముదిగొండ మండల ఏ.డి.ఏ శ్రీమతి పి. వాసవి రాణి, ఏ.ఓ శ్రీ వి. నాగేశ్వరరావు, ఏ.ఈ.ఓ శ్రీ టి. రమేష్, ఏ.ఈ.ఓ శ్రీ హరికృష్ణ, ఏ.ఈ.ఓ శ్రీ హుస్సేన్, శ్రీ సతీష్ - ఎన్.ఆర్.ఓ ఎన్.ఎఫ్.ఏ పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణంలో వివిధ కోర్సులకు ఆహ్వానం



**కామవరపుకోట, అక్టోబర్ 8 :** ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి శ్రీ నందమూరి తారక రామారావు మహిళా ప్రాంగణంలో మహిళల కోసం వివిధ కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులకు ఆహ్వానం పలుకుతున్నట్లు డిస్టిక్ ప్రాంగణం మేనేజర్ డాక్టర్ సుబేదా పర్వీన్ కోరారు. ప్రాంగణంలో అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, డేటా ఎంట్రీ ఆపరేటర్, టైలరింగ్, వృద్ధుల సంరక్షణ శిక్షణా కోర్సు, చైల్డ్ కేర్ టేకర్ కోర్సులు కలవని పర్వీన్ తెలిపారు ఆసక్తి కలిగిన వారు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కోసం అభ్యర్థులు వయస్సు 18 నుండి 45సంవత్సరాలు ఉండాలన్నారు. ప్రతి కోర్సును రెండు నెలల పాటు ఉచితంగా అందజేస్తామని, విధ్యార్హత మరిన్ని వివరాల కోసం 9000803414, 9849874734 నెంబర్లను సంప్రదించాలని డిస్ట్రిక్ట్ మేనేజర్ పర్వీన్ తెలిపారు.

## చిన్న వెంకన్న కు 1.27 కోట్ల రూపాయల ఆదాయం



**ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల, అక్టోబర్ 8,** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల చినవెంకన్నకు హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. గడచిన 15రోజుల కాలానికి గాను స్వామివారికి నగదు రూపంలో 1.27 కోట్లకి రూపాయల అధిక ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వెంద్ర త్రినాధరావు తెలిపారు. స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ జరిగిన ఈ లెక్కింపులో దేవాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీల లెక్కింపు లో స్వామివారికి 1,27,88,160 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో త్రినాధరావు తెలిపారు. అలాగే భక్తుల కానుకలు రూపేణా 167 గ్రాముల బంగారం 1, కేజీల 573 గ్రాముల వెండి లభించినట్లు, అలాగే విదేశీ కరెన్సీ సైతం ఈవో వేంద్ర త్రినాధ రావు తెలిపారు.

# 12 జట్లతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్..!




### టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఐసీసీ కీలక ప్రణాళిక

టీ20 క్రికెట్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఫ్రాంచైజీ లీగ్‌ల కారణంగా టెస్ట్ మ్యాచ్‌లకు తగినంత సమయం, ప్రేక్షకాదరణ దక్కడం లేదనే చర్చ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ టెస్ట్ క్రికెట్‌కు కొత్త ఊపు తీసుకురావాలనే ఆలోచనతో ఐసీసీ కీలక మార్పులను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో తొమ్మిది జట్లు మాత్రమే పోటీపడుతున్నాయి. 2029--2031 సైకిల్‌లో మరో మూడు పూర్తి సభ్య దేశాలను చేర్చే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కొత్త ప్రతిపాదన అమల్లోకి వస్తే జింబాబ్వే, ఐర్లాండ్, అఫ్గానిస్థాన్ జట్లు అడుగుపెట్టనున్నాయి. దీంతో క్రికెట్ చరిత్రలో తొలిసారి మొత్తం 12 పూర్తి సభ్య దేశాలు ఒకే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఇది కేవలం జట్ల సంఖ్య పెంచే నిర్ణయం మాత్రమే కాదు. టెస్ట్ క్రికెట్‌ను మరిన్ని దేశాలకు విస్తరించేందుకు కీలక అడుగుగా మారే అవకాశం ఉంది. మొదట బలమైన జట్లను ఒక విభాగంలో, మిగిలిన జట్లను మరో విభాగంలో ఉంచే 'టూ టైర్' విధానంపై ఆలోచన జరిగినట్లు సమాచారం. అయితే చిన్న దేశాలకు పెద్ద జట్లతో ఆడే అవకాశాలు తగ్గిపోవడం, ఆదాయంపై ప్రభావం పడే ప్రమాదం ఉండటంతో ఆ ఆలోచనను పక్కన పెట్టే అవకాశం కనిపిస్తోంది. కొత్త ప్రణాళిక ప్రకారం మొత్తం 12 జట్లు ఒకే డివిజన్‌లో కొనసాగుతాయి. ప్రస్తుతం పాయింట్ల కోసం కనీసం రెండు మ్యాచ్‌ల సిరీస్ అవసరం. అయితే చిన్న క్రికెట్ దేశాలకు రెండు లేదా మూడు టెస్టుల సిరీస్ నిర్వహించడం ఆర్థికంగా భారంగా మారుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా 2029 సైకిల్ నుంచి ఒక్క టెస్ట్ మ్యాచ్ మాత్రమే జరిగినా పాయింట్లు కేటాయించే అంశాన్ని ఐసీసీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇది జింబాబ్వే, ఐర్లాండ్, అఫ్గానిస్థాన్ వంటి దేశాలకు పెద్ద ఊరటగా మారవచ్చు. చిన్న దేశాల్లో టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహించడం క్రికెట్ బోర్డులకు భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఆర్థిక సహాయం అవసరం కావచ్చు. 12 జట్లతో నిర్వహిస్తే మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతుంది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న టీ20 ఫ్రాంచైజీ లీగ్‌లకు సమయం కేటాయించడం ఐసీసీకి పెద్ద సవాలుగా మారనుంది. 2029లో ఈ ప్రణాళిక అమల్లోకి వస్తే టెస్ట్ క్రికెట్ పరిధి మరింత విస్తరించనుంది. ఇప్పటివరకు చోటు దక్కని మూడు పూర్తి సభ్య దేశాలకు ప్రపంచ స్థాయి వేదిక లభిస్తుంది. చిన్న జట్లకు పెద్ద దేశాలతో టెస్ట్ ఆడే అవకాశాలు పెరగడం ద్వారా రెడ్ బాల్ క్రికెట్‌కు కొత్త ప్రేక్షకులు కూడా రావచ్చు. అయితే ఆర్థిక నిర్వహణ, ఆటగాళ్ల అందుబాటు, అంతర్జాతీయ షెడ్యూల్ వంటి అంశాలను ఐసీసీ ఎలా సమన్వయం చేస్తుందన్నదే అసలు ప్రశ్న. టీ20 క్రికెట్ వేగం పెరుగుతున్న సమయంలో టెస్ట్ క్రికెట్‌ను మరింత విస్తృతంగా తీసుకెళ్లాలనే ఆలోచనకు 12 జట్ల ప్రతిపాదన బలం చేకూర్చే అవకాశం ఉంది. జింబాబ్వే, ఐర్లాండ్, అఫ్గానిస్థాన్ వంటి దేశాలకు పెద్ద వేదిక లభిస్తే ప్రపంచ టెస్ట్ క్రికెట్ మరింత వైవిధ్యంగా మారుతుంది. ఐసీసీ ఈ ప్రణాళికను ఎలా ఖరారు చేస్తుందో చూడాలి. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం.. ఐదు రోజుల క్రికెట్‌కు కొత్త ఊపు తీసుకురావాలనే ప్రయత్నం మొదలైంది.

## రెండో టీ20కి టీమిండియా
# తుది జట్టు సిద్ధం



భారత్ -- వెస్టిండీస్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో రెండో మ్యాచ్ శుక్రవారం, అక్టోబర్ 9న రాంచీలోని జేఎస్సీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. లక్నోలో జరిగిన తొలి టీ20లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బౌలింగ్ చేసిన టీమిండియా వెస్టిండీస్‌ను 171 పరుగులకే పరిమితం చేసింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన సెంచరీతో భారత్‌కు విజయాన్ని అందించాడు. ఇప్పుడు అదే జోరును కొనసాగించాలని టీమిండియా చూస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఇటీవలి టీ20ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేదు. గత నాలుగు టీ20ల్లో అతడి ఖాతాలో కేవలం 29 పరుగులే ఉన్నాయి. లక్నోలోనూ 11 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ కు అవకాశం ఇవ్వాలనే చర్చ మొదలైంది. అయితే గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు యాజమాన్యం సంజూ సామర్థ్యం, అనుభవంపై నమ్మకం ఉంచుతోంది. తొలి మ్యాచ్‌లో భారత్ విజయం సాధించిన నేపథ్యంలో వెంటనే అతడిని పక్కన పెట్టే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. ఓపెనర్ అభిషేక్ శర్మ , మూడో స్థానంలో ఇషాన్ కిషన్ టీమిండియా బ్యాటింగ్‌లో కీలకంగా మారారు. 2026లో టీ20ల్లో అభిషేక్ 832 పరుగులు చేయగా, ఇషాన్ కిషన్ ఏకంగా 1042 పరుగులు సాధించాడు. అందుకే వీరిద్దరి స్థానాల్లో మార్పు ఉండే అవకాశం కనిపించడం లేదు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలి టీ20లో అద్భుతమైన సెంచరీతో తన ఫామ్‌ను చాటుకున్నాడు. రెండో మ్యాచ్‌లోనూ అతడిపైనే భారీ అంచనాలు ఉన్నాయి. అయ్యర్‌కు డిప్యూటీగా ఉన్న తిలక్ వర్మ 2026లో టీ20ల్లో 536 పరుగులు చేశాడు. భారత మిడిల్ ఆర్డర్‌కు అతడు కీలక బలంగా నిలుస్తున్నాడు. తొలి టీ20లో అరంగేట్రం చేసిన నామన్ ధీర్ మూడు వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు. దీంతో అతడికి మరో అవకాశం దక్కడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. పవర్ హిట్టర్ శివమ్ దూబే కూడా జట్టులో కొనసాగనున్నాడు. 2026 టీ20ల్లో అతడు 532 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 166.77గా ఉంది. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తొలి టీ20లో బంతితో కీలక పాత్ర పోషించాడు. రోవ్‌మన్ పావెల్, అకీల్ హొసైన్ వికెట్లు పడగొట్టడంతో పాటు షాయ్ హోప్, షమర్ స్ప్రింగర్ క్యాచ్‌లు అందుకున్నాడు. అలాంటి ప్రదర్శన తర్వాత రెండో టీ20లోనూ అతడి స్థానానికి ఎలాంటి ముప్పు కనిపించడం లేదు. జస్‌ప్రీత్ బుమ్రా అందుబాటులో లేని పరిస్థితిలో అర్ష్‌దీప్ సింగ్ ( భారత పేస్ దళానికి ప్రధాన ఆయుధంగా కొనసాగనున్నాడు. తొలి టీ20లో కమీల్ పూరన్ వికెట్ కూడా అతడే తీశాడు. కుల్దీప్ యాదవ్ రవి బిష్ణోయ్ స్థానంలో జట్టులోకి వచ్చి వెంటనే ప్రభావం చూపించాడు. రెండు కీలక వికెట్లు తీసుకున్న అతడు రెండో టీ20లోనూ కొనసాగనున్నాడు. అయితే మయాంక్ యాదవ్ తొలి మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేదు. 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చాడు.

భారత బౌలర్లలో అతడి ఎకానమీ అత్యంత పేలవంగా ఉంది. అయినా మయాంక్‌ను జట్టు యాజమాన్యం మరోసారి పరీక్షించే అవకాశం ఉంది. అతడిని భారత క్రికెట్‌లో అత్యంత ఫాస్ట్ బౌలింగ్ ప్రతిభగా చూస్తున్న నేపథ్యంలో వెంటనే పక్కన పెట్టకపోవచ్చు. అతడి పోటీదారు ప్రిన్స్ యాదవ్ ఇటీవలే గాయం నుంచి కోలుకున్నాడు. లక్నో విజయంతో భారత్ ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఇప్పుడు రాంచీలో సిరీస్ ఆధిక్యాన్ని 2-0కి పెంచడమే లక్ష్యం.

సంజూ శాంసన్ తన ఫామ్‌ను తిరిగి అందుకుంటాడా? మయాంక్ యాదవ్ బౌలింగ్‌లో పుంజుకుంటాడా? శ్రేయస్ అయ్యర్ మరోసారి బ్యాట్‌తో మెరుస్తాడా? ఈ మూడు అంశాలు రెండో టీ20పై ఉత్కంఠను పెంచుతున్నాయి.

# పంజాబ్ కింగ్స్‌కు భారీ షాక్




పీఎల్ సీజన్‌కు ప్రారంభానికి ముందే పంజాబ్ కింగ్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు సపోర్టింగ్ స్టాఫ్‌లో నుంచి జేమ్స్ హోప్స్, బ్రాడ్ హెడిన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ నిర్ణయాన్ని ఈ ఇద్దరూ ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్‌కు తెలియజేశారు. వీళ్ల నిష్క్రమణను పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ మేరకు 'థాంక్స్' పోస్టు చేసింది. 'మీ జ్ఞానానికి, అభిరుచికి డ్రెస్సింగ్ రూమ్‌లోని జ్ఞాపకాలకు ధన్యవాదాలు' అంటూ ఈ ఇద్దరితో ఉన్న ఫొటోను షేర్ చేసింది. గత రెండు సీజన్లలో రికీ పాంటింగ్ నేతృత్వంలో జేమ్స్ హోప్స్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించగా, బ్రాడ్ హాడిన్ ఫీల్డింగ్ కోచ్‌గా పనిచేశారు. రెండేళ్ల కిందట దిల్లీ క్యాపిటల్స్ నుంచి హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌తో పాటు హోప్స్ పంజాబ్ కింగ్స్ జట్టుతో చేరాడు. ఇక హాడిన్ 2022 సీజన్ నుంచి పంజాబ్‌తో ట్రావెల్ చేస్తున్నారు. అయితే పాంటింగ్ ఫ్రాంచైజీ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత హెడిన్‌ను అదే స్థానంలో కొనసాగించారు. ఈ కోచింగ్ స్టాఫ్ బృందం 2025లో పంజాబ్ ఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించింది. అయితే ఈ ఇద్దరూ ఐపీఎల్‌ను వీడి ఆస్ట్రేలియా డొమెస్టిక్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌కు వెళ్లనున్నారు. ఆసీస్ డొమెస్టిక్‌లోని క్వీన్స్‌లాండ్, బిగ్‌బాష్‌లోని బ్రిస్బేన్ హీట్ జట్లకు హాప్స్‌హెడ్ కోచ్‌గా నియమితులు కానున్నారని తెలిసింది. అలాగే న్యూ సౌత్ వేల్స్ జట్టుకు హెడిన్ ఛార్జ్ తీసుకోనున్నారు. అందుకే ఈ ఇద్దరూ ఐపీఎల్‌ను వదులుకుంటున్నారు. ఈ ఇద్దరి కంటే ముందుగానే పంజాబ్ బౌలింగ్ కోచ్ సైరాజ్ బహుతులే కూడా పంజాబ్ కింగ్స్‌ను విడిచిపెట్టాడు. అతడు భారత పురుషుల జట్టు కోచింగ్ బృందంలో చేరాడు. దీంతో తదుపరి ఐపీఎల్ సీజన్‌కు ముందు పాంటింగ్ సహాయక సిబ్బందిలో కనీసం మూడు ఖాళీలను పంజాబ్ ఫ్రాంచైజీ భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు సారథిగా ఉన్నాడు. అతడు కెప్టెన్సీ అందుకున్న తొలి సీజన్ (2025)లోనే జట్టును ఫైనల్ దాకా తీసుకెళ్లాడు. టైటిల్ ఫైట్‌లో ఆర్సీబీతో పంజాబ్ ఓడిపోయి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఇక గత సీజన్ ప్రారంభంలోనూ పంజాబ్ అదరగొట్టింది. తొలి ఏడు మ్యాచ్‌ల్లో ఆరింట నెగ్గి ఈసారి కూడా ఫైనల్ చేరేలా కనిపించింది. కానీ ఆ తర్వాత ఆడిన ఏడింట్లో కేవలం ఒక మ్యాచ్‌లోనే విడయం సాధించింది. దీంతో ఆ జట్టు ఐదో స్థానానికి పరిమితమైంది.



# పంత్ స్థాయికి తగ్గట్టుగా ఆడడం లేదు

**- పంత్‌పై మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ విమర్శలు**

భారత స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్‌పై మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. అతడు టెస్టుల్లో రాణిస్తున్నప్పటికీ వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడని అన్నాడు. ఇటీవల కాలంలో వన్డేలు, టీ20లు, చివరికి ఐపీఎల్‌లో కూడా ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ఘోరంగా విఫలమయ్యాడని అభిప్రాయం వ్యక్తం చేశాడు. అయితే ప్రస్తుతం స్వదేశంలో వెస్టిండీస్‌తో భారత్ వైట్‌బాల్ సిరీస్‌లో తలపడుతున్న క్రమంలో అతడు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "వైట్ బాల్ క్రికెట్‌లో రిషభ్ పంత్ గణాంకాలు చూస్తే నాకు నిజంగా ఆశ్చర్యంగా ఉంది. వన్డే, టీ20, ఐపీఎల్ ఇలా ఎందులోనూ తన స్థాయికి తగ్గట్లుగా ఆడలేకపోతున్నాడు. ఇది నాకు ఒక చిక్కుముడిలా అనిపిస్తుంది. అందుకే నాకు ఓ అవకాశం లభిస్తే, అతడి సమస్యను పరిష్కరించాలని అనుకుంటున్నాను" అని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో జరిగిన పాడ్‌కాస్ట్‌లో పార్థివ్ పటేల్ పేర్కొన్నాడు. అయితే ఇదే సందర్భంలో వన్డేల్లో రాణించాలంటే రిషభ్ ఏయే అంశాల్లో మెరుగుపడాలో పార్థివ్ పటేల్ ప్రస్తావించాడు. ఈ ఫార్మాట్‌లో కేవలం భారీ షాట్లు ఆడే పవర్ గేమ్ వర్కౌట్ కాదని అన్నాడు. అతడు విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ మాదిరిగా భారీ ఇన్నింగ్స్‌ను నిర్మించడం, అందుకు తగ్గ స్ట్రాటజీని పంత్ నేర్చుకోవాలని అభిప్రాయపడ్డాడు.

# కుర్రాళ్లు కుమ్మేస్తున్నారు: గేల్



ఆధునిక క్రికెట్‌లో యువ బ్యాటర్లు ప్రదర్శిస్తున్న నిర్భయమైన, దూకుడైన ఆటతీరును వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్ ప్రశంసించాడు. కొత్త తరం క్రికెటర్లు ఎలాంటి జంకు లేకుండా మొదటి బంతి నుంచే దాడికి దిగడం వల్లే ఆటలో స్కోరింగ్ రేటు, పవర్ హిట్టింగ్ గణనీయంగా పెరిగాయని ఈ 'యూనివర్స్ బాస్' అభిప్రాయపడ్డాడు. ఈ మార్పు క్రికెట్‌కు సానుకూలమైన పరిణామమని పేర్కొన్నాడు. షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సందర్భంగా గేల్ మీడియాతో మాట్లాడాడు. "బౌలర్లు కాకుండా బ్యాటర్లు రికార్డులు బద్దలు కొడుతుండడం నాకు సంతోషంగా ఉంది. దీనికి కారణం, యువతరం ఇప్పుడు భయం లేని క్రికెట్ ఆడుతోంది. మొదటి బంతి నుంచే దాడి చేస్తున్నారు. ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఆడుతున్నారు. ఆట మారింది, ఆటగాళ్లు మారారు. పరుగులు చేయడానికి బ్యాటర్లు ఆకలితో ఉన్నారు. వారి నిర్భయమైన ఆటతీరు క్రికెట్‌కు ఎంతో మేలు చేస్తుంది" అని గేల్ వివరించాడు. ఇదే అంశంపై వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో బౌలర్ల కోణంలో స్పందించాడు. బ్యాటర్ల దూకుడు ఆటకు అద్భుతంగా మేలు చేస్తున్నప్పటికీ, బౌలర్లు ఈ కొత్త శకానికి అనుగుణంగా తమను తాము మార్చుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పాడు. "ప్రపంచవ్యాప్తంగా బ్యాటింగ్ తీరు చూస్తుంటే, ఇప్పటి ఆటలో నేను లేనందుకు సంతోషంగా ఉంది. బ్యాటర్ల నైపుణ్యాలు విపరీతంగా పెరిగాయి. ఈ మార్పులకు అనుగుణంగా బౌలర్లు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి, కొత్త ఆవిష్కరణలు చేయాలి" అని బ్రావో అన్నాడు. భవిష్యత్తులో వన్డేల్లో 400, 500 పరుగుల స్కోర్లు కూడా ఆశ్చర్యం కలిగించవని జోస్యం చెప్పాడు. వెస్టిండీస్ ఛాంపియన్స్ జట్టు యజమాని అజయ్ సేథి మాట్లాడుతూ.. ఒకప్పుడు గేల్, బ్రావో వంటి విండీస్ స్టార్లు దూకుడైన బ్యాటింగ్‌ను ఒక సంచలనంగా ప్రారంభిస్తే, అది ఇప్పుడు ప్రపంచవ్యాప్త ట్రెండ్‌గా మారిందని పేర్కొన్నారు. "వెస్టిండీస్ ప్రారంభించిన ఈ దూకుడైన బ్యాటింగ్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్నారు. విండీస్ క్రికెట్‌కు పర్యాయపదంగా మారిన నిర్భయమైన విధానం ఇప్పుడు అన్ని దేశాల జట్లలో కనిపిస్తోంది" అని అన్నారు.

# మళ్లీ వస్తున్న సేనాపతి..

## 'ఇండియన్ 3' వార్ మోడ్ ఆన్!




లోకనాయకుడు కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఇండియన్ 3' నుంచి మేకర్స్ ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. నేడు ఈ సినిమాకు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు వెల్లడించాయి.నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియా ద్వారా ఈ పోస్టర్‌ను పంచుకుంది. "సేనాపతి జీరో టాలరెన్స్‌తో తిరిగి వస్తున్నారు. 'ఇండియన్ 3' వార్ మోడ్‌లో పునరుజ్జీవనం" అనే క్యాప్షన్‌ను జోడించింది. దీంతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.వాస్తవానికి 'ఇండియన్ 2' చిత్రీకరణ సమయంలోనే మూడో భాగానికి సంబంధించిన కీలక సన్నివేశాలను కూడా చిత్రీకరించారు. సినిమా నిడివి చాలా ఎక్కువగా ఉండటంతో కథను రెండు భాగాలుగా విడుదల చేయాలని దర్శకుడు శంకర్, కమల్ హాసన్ నిర్ణయించుకున్నారు. 'ఇండియన్ 2' కంటే మూడో భాగంపైనే తనకు ఎక్కువ ఆసక్తి ఉందని కమల్ హాసన్ గతంలోనే స్పష్టం చేశారు.1996లో వచ్చిన 'ఇండియన్' సంచలన విజయం సాధించడంతో దానికి సీక్వెల్‌గా 'ఇండియన్ 2'ను 2017లో ప్రకటించారు. అయితే, ఈ సినిమా ప్రయాణం అనేక అడ్డంకులను ఎదుర్కొంది. సెట్స్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ముగ్గురు మరణించడం, ఆ తర్వాత కరోనా మహమ్మారి, దర్శక-నిర్మాతల మధ్య విభేదాల కారణంగా షూటింగ్ చాలాకాలం నిలిచిపోయింది. ఆ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు శంకర్, కమల్ తో పాటు లైకా ప్రొడక్షన్స్ ఆర్థిక సహాయం ప్రకటించింది.

అనంతరం రెడ్ జెయింట్ మూవీస్ రంగంలోకి దిగడంతో వివాదాలు పరిష్కారమై, చిత్రీకరణ తిరిగి ప్రారంభమైంది. ఎట్టకేలకు 'ఇండియన్ 2' పూర్తి చేశారు. ఆ సినిమా విడుదలైన రెండేళ్ల తర్వాత ఇప్పుడు 'ఇండియన్ 3'కి సంబంధించిన తాజా పోస్టర్ రావడంతో ఫ్రాంచైజీ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అవినీతిపై సేనాపతి చేసే యుద్ధాన్ని మరోసారి తెరపై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తెలంగాణ సంస్కృతికి దర్పణం పట్టిన

# దర్శక మేధావికి గౌరవం

**ప్రముఖ దర్శకుడు బి. నర్సింగరావుకు గౌరవ డాక్టరేట్**

**గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న 'మా భూమి' ఫేమ్**

**తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పారని నర్సింగరావుపై గవర్నర్ ప్రశంసలు**

**నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్యపై దృష్టి పెట్టాలని గవర్నర్ సూచన**



ప్రముఖ సినీ దర్శకుడు, నటుడు, కవి బి. నర్సింగరావు అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. బుధవారం జూబ్లీహిల్స్‌లోని వర్సిటీ ప్రాంగణంలో వైభవంగా జరిగిన 27వ స్నాతకోత్సవంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆయన ఈ గౌరవ పట్టాను స్వీకరించారు.

తెలంగాణ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన 'మా భూమి' చిత్ర దర్శకుడిగా నర్సింగరావు సుప్రసిద్ధులు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిని, సామాజిక వాస్తవికతను వెండితెరపై ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన్ననలు పొందిన విశిష్ట సృజనశీలిగా నర్సింగరావును కొనియాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్.. విద్యార్థులకు డిగ్రీ, పీజీ, ఎం.ఫిల్, పీహెచ్‌డీ పట్టాలతో పాటు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విధ్వంసక చర్యలకు కాకుండా, సమాజ శ్రేయస్సు మరియు పునర్నిర్మాణం కోసం వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నత విద్యాసంస్థలు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్యపై మరింతగా దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు.

ఈ స్నాతకోత్సవంలో భాగంగా మొత్తం 23 మంది పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు, ఒకరికి ఎం.ఫిల్ డిగ్రీని అందజేశారు. అలాగే, వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 38 మంది విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేశారు.

## ఫేక్ న్యూస్, ఏఐ కంటెంట్.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కంగనా రనౌత్



ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తన వ్యక్తిత్వ, ప్రచార హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫోటో, గొంతును వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని, ముఖ్యంగా తప్పుడు వార్తలు, కృత్రిమ మేధ సాయంతో సృష్టించిన కంటెంట్ ద్వారా తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రతివాదులకు సమన్లు జారీ చేసింది.జస్టిస్ వికాస్ మహాజన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. కంగనా రనౌత్ తరఫున న్యాయవాది సాకేత్ సిక్రీ వాదనలు వినిపిస్తూ, ఆమె ప్రతిష్ఠను మసకబార్చే విధంగా ఉన్న పలు వెబ్ లింకులను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో కొన్ని యానిమేటెడ్ వీడియోలు, మీమ్స్ రూపంలో ఉన్నాయని, అవి వ్యంగ్య ధోరణిలో ఉన్నట్లు కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుత దశలో వాటిని తొలగించాలని తాము ఒత్తిడి చేయడం లేదని కంగనా తరఫు న్యాయవాది స్పష్టం చేశారు. దావాకు సంబంధించిన నోటీసులు ముందే అందడంతో, కొందరు ప్రతివాదులు ఇప్పటికే అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించారని ఆయన న్యాయస్థానానికి వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కంగనా పిటిషన్‌పై ప్రతివాదులకు సమన్లు జారీ చేయడంతో పాటు మధ్యంతర ఉత్తర్వుల దరఖాస్తుపై నోటీసులు ఇచ్చింది. పిటిషన్ నుంచి కొందరు ప్రతివాదుల పేర్లను తొలగించిన నేపథ్యంలో, సవరించిన జాబితాను దాఖలు చేయాలని కంగనా న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను 2027 ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది.

ఇటీవల కాలంలో ప్రముఖులు తమ వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం పెరిగింది. గతంలో అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, రజనీకాంత్, జాకీ ష్రాఫ్ వంటి అగ్ర నటుల విషయంలో ఢిల్లీ హైకోర్టు సానుకూల ఉత్తర్వులు ఇచ్చింది. వారి పేరు, గొంతు, సంభాషణలను అనుమతి లేకుండా వాడరాదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో, తప్పుడు వార్తలు, ఏఐ-జనరేటెడ్ కంటెంట్ వంటి ఆధునిక సవాళ్లతో కంగనా దాఖలు చేసిన ఈ పిటిషన్ ప్రాధాన్యత సంతరించుకుంది.



## టైమ్ ట్రావెల్, పునర్జన్మ వంటి ఎలిమెంట్స్‌తో..

స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ తొలి సినిమాను కేవలం డెబ్యూ మూవీగా కాకుండా.. నందమూరి అభిమానులకు గుర్తుండిపోయే సినిమాగా డైరెక్టర్ వశిష్ట స్క్రిప్ట్ ను సిద్ధం చేస్తున్నారట. బింబిసారతో సోషియో ఫాంటసీని తనదైన శైలిలో చూపించిన వశిష్ట.. ఇప్పుడు మోక్షజ్ఞ కోసం కూడా అదే జోనర్ ను ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి మాస్ ఎలిమెంట్స్‌కు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారట. మోక్షజ్ఞ బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్టుగా స్టోరీని డిజైన్ చేసి.. మొదట్లో సరదాగా ఉండే కుర్రాడిగా అతడి రోల్ చూపించనున్నట్లు సమాచారం. టైమ్ ట్రావెల్, పునర్జన్మ వంటి ఎలిమెంట్స్ కూడా స్టోరీలో కలిపినట్లు తెలుస్తోంది

## చిరంజీవి-శ్రీకాంత్ ఓదెల చిత్రంపై క్లారిటీ ఇచ్చిన నాని

**ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందని, మరింత సమయం పడుతుందని స్పష్టీకరణ**



మెగాస్టార్ చిరంజీవి, 'ప్యారడైజ్' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ పై నీలినీడలు కమ్ముకున్నాయి. నేచురల్ స్టార్ నాని సమర్పకుడిగా, నిర్మాతగా వ్యవహరించనున్న ఈ చిత్రం ఇప్పట్లో పట్టాలెక్కేలా కనిపించడం లేదు. ఈ సినిమాకు మరికొంత సమయం పడుతుందని, దీనిపై ఇంకా ఎలాంటి తాజా చర్చలు జరగలేదని నాని స్వయంగా స్పష్టం చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ కోసం ఎదురుచూస్తున్న మెగా అభిమానులకు నిరాశే ఎదురైంది.ఇటీవల ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాని ఈ ప్రాజెక్ట్ ఆలస్యం కావడానికి గల కారణాలను వివరించారు. ది ప్యారడైజ్' సినిమా నిర్మాణం అనుకున్నదానికంటే ఎక్కువ సమయం తీసుకుందని, దీనివల్ల చిరంజీవి సినిమా షెడ్యూల్ దెబ్బతిందని తెలిపారు. "నిజానికి ఈపాటికి చిరంజీవి గారి సినిమా చిత్రీకరణ చివరి దశలో ఉండాల్సింది. కానీ 'ది ప్యారడైజ్' ఆలస్యమవ్వడంతో కుదరలేదు. దీనిపై మేము ఇంకా కూర్చుని చర్చించుకోలేదు. దీనికి మరికొంత సమయం పడుతుంది" అని నాని స్పష్టం చేశారు. ఈలోగా చిరంజీవి కూడా కొన్ని ఇతర సినిమాలను పూర్తి చేశారని ఆయన పేర్కొన్నారు.2024 డిసెంబర్ లో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. చిరంజీవి కెరీర్‌లోనే 'అత్యంత వయొలెంట్ సినిమా'గా ఇది రానుందని ప్రచారం జరగడంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తుండటంతో ఈ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, చిరంజీవి, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల డేట్లు తిరిగి సర్దుబాటు అయ్యాక మాత్రమే ఈ ప్రాజెక్ట్‌పై తదుపరి అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.

## చరణ్ నెక్స్ట్.. టార్గెట్ ఫిక్స్

రామ్ చరణ్ తో సుకుమార్ సినిమా అంటే.. రంగస్థలం మూవీకి మించిన అంచనాలు కచ్చితంగా ఉంటాయి. ఇప్పుడు ఆ కాంబో మళ్లీ సెట్స్ పైకి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. సినిమా ఎప్పుడు మొదలు పెట్టాలి, ఎప్పటిలోగా పూర్తి చేయాలి, ఎప్పుడు రిలీజ్ చేయాలనే విషయంలో కూడా సుకుమార్ క్లియర్ స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నారనే టాక్ వినిపిస్తోంది. పెద్ది తర్వాత చరణ్ చేస్తున్న ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. అయితే రంగస్థలం తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే భారీ హైప్ ఉంది. ఇప్పుడు ఆ సినిమాకు సంబంధించిన లాంచింగ్ పై ఇన్ఫర్మేషన్ బయటకు వచ్చింది. దసరా సందర్భంగా ఈ నెల 16 నుంచి 20 మధ్యలో సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దసరాకు చరణ్- సుకుమార్ సినిమా అఫీషియల్ గా మొదలయ్యే ఛాన్స్ ఉందన్నమాట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి అనౌన్స్మెంట్ రావాల్సి ఉంది. లాంచింగ్ తర్వాత కూడా ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సుకుమార్ భావిస్తున్నారట. డిసెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభించి.. నాన్ స్టాప్ గా షూటింగ్ కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దాదాపు ఏడాదిలో సినిమాను పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారట. ఇక డిసెంబర్ లో షూటింగ్ మొదలై ఏడాదిలోపే సినిమా పూర్తయితే.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మంచి ఛాన్స్ ఉంటుంది. అందులో కూడా 2028 సంక్రాంతి లేదా సమ్మర్ ను టార్గెట్ గా పెట్టుకున్నట్లు టాలీవుడ్ లో చర్చ జరుగుతోంది. అంటే సినిమా లాంచింగ్ నుంచి రిలీజ్ వరకు ముందుగానే ఓ టైమ్ లైన్ పెట్టుకుని టీమ్ వర్క్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రాజెక్టుపై అంచనాలు పెరగడానికి మరో రీజన్ సుకుమార్ గత సినిమాలే. పుష్ప ఫ్రాంచైజీతో పాన్ ఇండియా రేంజ్ లో తన మార్క్ చూపించిన ఆయన.. ఇప్పుడు చరణ్ మూవీని ఎలాంటి స్టోరీతో రూపొందిస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. రంగస్థలంలో చరణ్ ను పూర్తిగా కొత్త యాంగిల్ లో చూపించిన సుకుమార్.. ఈసారి కూడా అలాంటి కొత్త ట్రీట్మెంట్ తో వస్తారా అనే చర్చ జరుగుతోంది.

